# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శుక్రవారం 18 ఏప్రిల్, 2025 | సంపుటి : 04 / సంచిక : 76/ పేజీలు : 8 / వెల : రూ.5/-




గోల్డ్ టైమ్.. ఎవత్రా ఆపేది అంటూ.. పాత రికార్డులను బద్దలు కొడుతున్న బంగారం ధర

## ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ జారీ చేసిన

# ఏపీ ప్రభుత్వం

న్యాయ శాఖ ఆర్డినెన్స్ నెం 2 ఆఫ్ 2025 జారీ చేసింది

ఈ మేరకు న్యాయ శాఖ సెక్రటరీ గొట్టపు ప్రతిభాదేవి ఉత్తర్వులు జారీ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్‌ను ఎమ్ఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ కలిశారు. అలాగే ఏపీ సీఎంవో అధికారులను సైతం మంద కృష్ణమాదిగ కలిశారు.

**అమరావతి :** చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం గురువారం ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్‌ను జారీ చేసింది. బుధవారం ఈ బిల్లు గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆమోదం పొందింది. దీంతో ఈ రోజు న్యాయ శాఖ ఆర్డినెన్స్ నెం 2 ఆఫ్ 2025 జారీ చేసింది. ఈ మేరకు న్యాయ శాఖ సెక్రటరీ గొట్టపు ప్రతిభాదేవి ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్న నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గురువారం సచివాలయంలో ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె.విజయనంద్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఎటువంటి ఆటంకాలు లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తున్నందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయనంద్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అలాగే సీఎంవో కార్యాలయంలో..సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ రవిచంద్ర, సిఎం సెక్రటరీ పీఎస్ ప్రద్యుమ్నతోపాటు ముఖ్యమంత్రి అడిషనల్ ..2వ పేజీలో

## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుని అభినందించిన..

# సీఎం చంద్రబాబు

యంగ్ గ్లోబల్ లీడర్‌గా రామ్మెహన్ నాయుడు..

- దావోస్‌లోని ప్రపంచ ఆర్థిక సదస్సు ఎంపిక చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం
- ఈ పురస్కారానికి ఆయన ఎంపిక కావడం.. తెలుగు జాతికి గర్వకారణం
- ప్రజా సేవను అంకిత భావంతో చేస్తున్నారంటూ రామ్మోహన్ నాయుడుపై ఆయన ప్రశంసల జల్లు
- ఈ ప్రపంచ ఆర్థిక సదస్సు ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు

2లో




కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడును సీఎం చంద్రబాబు అభినందించారు. యంగ్ గ్లోబల్ లీడర్‌గా రామ్మెహన్ నాయుడును దావోస్‌లోని ప్రపంచ ఆర్థిక సదస్సు ఎంపిక చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ పురస్కారానికి ఆయన ఎంపిక కావడం.. తెలుగు జాతికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు.

**అమరావతి :** దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సు ద్వారా ఈ ఏడాది యంగ్ గ్లోబల్ లీడర్‌గా కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె. రామ్మెహన్ నాయుడు ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో ఆయనకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. గురువారం తన ఎక్స్ ఖాతా వేదికగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయడుకు సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు మన దేశానికి.. మరి ముఖ్యంగా మన తెలుగు జాతికి గర్వ కారణమని




## వక్ఫ్ బోర్డులో కొత్తగా నియామకాలు

# చేపట్టొద్దు : సుప్రీం కోర్టు!

- కౌంటర్ దాఖలుకు వారం గడువు కోరిన కేంద్రం
- సుప్రీం కోర్టులో వక్ఫ్ చట్టాన్ని సవాలు చేస్తూ 73 పిటిషన్లు దాఖలు
- జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మసనం విచారణ చేపట్టింది
- వక్ఫ్ బోర్డులకు ముస్లిమేతరులను అనుమతించినట్లు..
- హిందూ ట్రస్టుల్లోకి ముస్లింలను అనుమతిస్తారా?
- తాజాగా సుప్రీం కోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది
- చట్టంలోని పలు అంశాలపై కూడా కేంద్రాన్ని ప్రశ్నించింది

వక్ఫ్ చట్టాన్ని సవాలు చేస్తూ సుప్రీం కోర్టులో 73 పిటిషన్లు దాఖలైన విషయం తెలిసిందే. జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మసనం వీటిపై విచారణ చేపట్టింది. వక్ఫ్ బోర్డులకు ముస్లిమేతరులను అనుమతించినట్లు.. హిందూ ట్రస్టుల్లోకి ముస్లింలను అనుమతిస్తారా? అంటూ తాజాగా సుప్రీం కోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. అలాగే చట్టంలోని పలు అంశాలపై కూడా కేంద్రాన్ని ప్రశ్నించింది. కాగా వక్ఫ్ ..2వ పేజీలో

సుప్రీం కోర్టులో వక్ఫ్ చట్టాన్ని సవాలు చేస్తూ 73 పిటిషన్లు దాఖలయ్యాయి. జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మసనం కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేస్తూ, వక్ఫ్ బోర్డుల్లో నియామకాలకు స్టే విధించింది. మే 5న తదుపరి విచారణ షెడ్యూల్ చేసింది. కేంద్రం వక్ఫ్ బై యూజర్‌ను అమలు చేయదని తెలిపింది.




అక్రమాస్తుల కేసులో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బిగ్ షాక్ తగిలిం ది. పలు ఆస్తులను జప్తు చేస్తూ ఈడీ కీలక ఉత్తర్వులు

## జగన్ అక్రమాస్తుల కేసులో

# కీలక పరిణామం

భారతి సిమెంట్స్ కార్పొరేషన్‌కు సంబంధించి ఈడీ కీలక ఉత్తర్వులు జారీ

- పునీత్ దాల్మియా కంపెనీలకు చెందిన రూ.793 కోట్ల ఆస్తులు జప్తు
- దాల్మియా భారత్ ఆస్తులను జప్తు చేసిన ఈడీ..
- రూ.377 కోట్ల విలువైన భూమి భారతి సిమెంట్స్‌లో
- క్విడ్ ప్రోకో జరిగిందన్న విషయాన్ని ఈడీ గుర్తించింది
- కడప జిల్లాలో అక్రమంగా సున్నపురాయి గనులు,
- భారతి సిమెంట్స్‌లో దాల్మియా సిమెంట్ పెట్టుబడి పెట్టింది
- 2011లో సీబీఐ కేసు నమోదు చేసింది. 2013లో చార్జిషీటు దాఖలు
- సీబీఐ ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈ కేసులో ఈడీ పూర్తిస్థాయిలో దర్యాప్తు
- భారతి సిమెంట్స్‌లో పెట్టుబడులు పెట్టినవారిపై దర్యాప్తు జరిపింది ఈడీ.
- సున్నపు రాయి గనుల లీజులో ఆయాచిత లబ్ది పొందిన వారి ఆస్తులు జప్తు
- 2010 నుంచి 2011 మధ్య హవాలా ద్వారా లావాదేవీలు జరిగాయి
- సీబీఐ చార్జ్‌షీట్‌లో వెల్లడి

2లో

## అమరావతి పర్యటన.. ప్రధాని మోదీ షెడ్యూల్

# ఖరారు..!!

మే 2న సాయంత్రం 4 గంటలకు రాజధాని పనులను ప్రారంభించనున్న మోదీ

- సచివాలయం వెనక బహిరంగ సభ వేదికను ఎంపిక చేసింది
- అక్కడి నుంచే పనుల పునః ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు
- ఉమ్మడి గుంటూరు, కృష్ణా, ప్రకాశం, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి హాజరు కానున్న ప్రజలు
- ప్రధాని పర్యటన ఏర్పాట్ల కోసం మంత్రుల కమిటీని కూడా ప్రభుత్వం నియమించింది
- ఈ కార్యక్రమానికి 5 లక్షల మంది హాజరవుతారనే అంచనాతో ఏర్పాట్లు చేయాలి
- ప్రజలు, ప్రముఖులు సభా ప్రాంగణానికి చేరుకునేలా 9 రహదారులను గుర్తించామని వెల్లడి
- ఆయా రహదారులపై ఎక్కడా వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా చర్యలు

2లో

**అమరావతి:** రాజధాని అమరావతి నిర్మాణాల పునః ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ షెడ్యూల్ ఖరారైంది. మే 2న సాయంత్రం 4 గంటలకు రాజధాని పనులను ఆయన ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమం కోసం రాష్ట్ర ప్రభుత్వం.. సచివాలయం వెనక బహిరంగ సభ వేదికను ఎంపిక చేసింది. అక్కడి నుంచే పనుల పునః ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఉమ్మడి గుంటూరు, కృష్ణా, ప్రకాశం, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి ప్రజలు హాజరయ్యేలా కార్యాచరణ రూపొందించారు.



ప్రధాని పర్యటన ఏర్పాట్ల కోసం మంత్రుల కమిటీని కూడా ప్రభుత్వం నియమించింది. భద్రతా ఏర్పాట్లను ఎస్పీజీ బృందం పర్యవేక్షిస్తోంది. మరోవైపు ఈ కార్యక్రమానికి 5 లక్షల మంది హాజరవుతారనే అంచనాతో ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, పర్యటన నోడల్ అధికారి వీరపాండ్యన్ అధికారులను ఆదేశించారు. ప్రజలు, ప్రముఖులు సభా ప్రాంగణానికి చేరుకునేలా 9 రహదారులను గుర్తించామని వెల్లడించారు. ఆయా రహదారులపై ఎక్కడా వాహనాల రాకపోకలకు అంతరాయం

# తిరుపతిలో దారుణం..విద్యార్థినిల గదిలోకి ప్రిన్సిపాల్..

**తిరుపతిలో ఓ ప్రిన్సిపాల్ చేసిన నిర్వాకం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రిన్సిపాల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థినిలు డిమాండ్ చేశారు.**

**తిరుపతి :** అది లేడీస్ నర్సింగ్ హాస్టల్. రాత్రి సమయంలో విద్యార్థినిలంతా ప్రశాంతంగా నిద్రపోతున్నారు. ఇదే సమయంలో అర్ధరాత్రి ఓ వ్యక్తి విద్యార్థినిల హాస్టల్ గదిలోకి దూరాడు. ఏదో అలికిడిగా భావించిన విద్యార్థినిలు ఒక్కసారిగా లేచి కూర్చుకున్నారు. గదిలోకి ఎవరో వచ్చారని తీవ్ర భయాందోళనకు గురయ్యారు. చివరకు గదిలోకి వచ్చిన వ్యక్తిని పట్టుకున్నారు. వచ్చింది ఎవరో తెలిసి విద్యార్థినిలు అవాక్కయ్యారు. అసలేం జరిగింది.. విద్యార్థినిల గదిలోకి వచ్చింది ఎవరో ఇప్పుడు తెలుసుకుందాం. తిరుపతిలో అర్ధరాత్రి విద్యార్థినిల గదిలో ప్రిన్సిపాల్ దూరిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. తిరుపతిలోని లీలామహల్ సర్కిల్‌లో వర్మ కాలేజ్ నర్సింగ్ హాస్టల్‌లో దారుణం చోటు చేసుకుంది. కాలేజీ ప్రిన్సిపాల్ వర్మ అర్ధరాత్రి విద్యార్థినిల గదిలోకి దూరాడు. ఒక్కసారిగా ప్రిన్సిపాల్ గదిలోకి రావడంతో విద్యార్థినిలు భయాందోళనకు గురయ్యారు. వెంటనే అతడిని నిర్బంధించారు. అనంతరం ఈ ఘటనపై అలిపిరి పోలీసులకు నర్సింగ్ స్టూడెంట్స్ సమాచారం ఇచ్చారు. ఈ వ్యవహారంతో హాస్టల్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది.




వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని ప్రిన్సిపాల్ వర్మను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వర్మను కఠినంగా శిక్షించాలంటూ అలిపిరి పోలీస్ స్టేషన్ ఎదుట విద్యార్థినిలు డిమాండ్ చేస్తున్నారు. అయితే ఈ ఘటనపై మరికొందరు విద్యార్థినిలు మాత్రం వేరేలా చెబుతున్నారు. పక్క భవనంలో దూకిన విద్యార్థినిని నిలదీసిన ప్రిన్సిపాల్ వర్మపై కావాలనే అసత్య ఆరోపణలు చేస్తున్నారని కొందరు స్టూడెంట్స్ తెలిపారు. కేవలం రాత్రి సమయంలో వేరే చోటకు వెళ్తున్న వారిని నిలువరించేందుకు ప్రిన్సిపాల్ అక్కడకు వచ్చినట్లు చెబుతున్నా రు. ఈ వ్యవహారంపై అలిపిరి పోలీసులు కేసు నమోదు చేసి వాస్తవాలపై విచారణ జరుపుతు న్నారు. విచారణ అనంతరం ప్రిన్సిపాల్ వర్మపై అలిపిరి పోలీసులు లైంగిక వేధింపుల కేసు నమోదు చేశారు. విష యం తెలిసిన విద్యార్థినిల తల్లిదండ్రులు కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రిన్సిపాల్ హోదాలో ఉండి ఇలాంటి పనులా అంటూ మండిపడు తున్నారు. హాస్టల్‌లో ఉన్న తమ బిడ్డలకు రక్షణ ఎలా కల్పి స్తారని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. అయితే ఎంతో క్రమ శిక్షణతో ఉండాల్సిన ఓ ప్రిన్సిపాల్ ఇలా అర్ధరాత్రి సమయం లో విద్యార్థినిల హాస్టల్‌లోకి దూరడం పెను సంచలనంగా మారింది.

## అమరావతి పర్యటన.. ప్రధాని మోదీ షెడ్యూల్ ఖరారు..!!

**(మొదటిపేజీ తరువాయి)** కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారు లను ఆదేశించారు.

### కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుని అభినందించిన

# సీఎం చంద్రబాబు

**(మొదటిపేజీ తరువాయి)** ఆయన స్పష్టం చేశారు. ప్రజా సేవను అంకిత భావంతో చేస్తున్నా రంటూ రామ్మోహన్ నాయుడుపై ఆయన ప్రశంసల జల్లు కురిపించారు. ఇది దేశంలోని యూవతకు స్ఫూర్తినిస్తుందన్నారు. మన రాష్ట్రంతోపాటు దేశ పురోగతికి కృషి చేస్తూ.. ప్రపంచ వేదికపై భారత్ స్వరాన్ని వినిపిస్తూ.. ఆయన నిరంతరం విజయాలను సాధించా లని కోరుకొంటున్నట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఈ ఏడాది జనవరిలో యూరప్ లోని దావోస్ వేదికగా ప్రపంచ ఆర్థిక సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్ తదితరులు హాజరయ్యారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నుంచి పలువురు కేంద్రమంత్రులు సైతం వెళ్లారు. వారిలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఉన్నారు. అయితే ఈ ప్రపంచ ఆర్థిక సదస్సు ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయి.

### ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ జారీ చేసిన

# ఏపీ ప్రభుత్వం

**(మొదటిపేజీ తరువాయి)** సెక్రటరీ ఏవీ రాజమౌళితో మంద కృష్ణ మాదిగ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి కావడానికి సహకరించినందుకు వారికి మంద కృష్ణ మాదిగ కృతజ్ఞతలు తెలిపారు. తాజాగా అంటే.. ఏప్రిల్ 16వ తేదీన వెలగపూడిలోని సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాలన్నింటికీ విద్య, ఉద్యోగాల్లో సమాన, న్యాయమైన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా.. ఎస్సీ వర్గీకరణ అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ప్రక్రియలో అతి ముఖ్యమైన ముసాయిదా ఆర్డినెన్స్‌కు మంత్రిమండలి ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే.

### వక్ఫ్ బోర్డులో కొత్తగా నియామకాలు

# చేపట్టొద్దు : సుప్రీం కోర్టు!

**(మొదటిపేజీ తరువాయి)** చట్టంపై దాఖలపై పిటిషన్లపై కౌంటర్ దాఖలు చేసేందుకు వారం రోజుల గడువు కావాలని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును అభ్యర్థించింది. కేంద్రం విజ్ఞప్తికి సుప్రీంకోర్టు సానుకూలంగా స్పందించింది. అప్పటివరకు వక్ఫ్ చట్టంపై యధాతథా స్థితి కొనసాగించాలని ఆదేశించింది. వక్ఫ్ బోర్డుల్లో ఎలాంటి నియామకాలు చేపట్టవద్దని సుప్రీంకోర్టు ఆదేశించింది. వక్ఫ్ చట్టంపై సుప్రీం కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. వక్ఫ్ చట్టంపై విచారణను మే 5వ తేదీకి వాయిదా వేసింది. వక్ఫ్ బై యూజర్‌ను అమలు చేయబోమని సుప్రీం కోర్టుకు కేంద్రం తెలిపింది. వక్ఫ్ బోర్డు, కౌన్సిల్‌లో ఎలాంటి నియామకాలు చేపట్టవద్దని కూడా సుప్రీంకోర్టు ఆదేశించింది. అన్ని పిటిషన్లను విచారించడం సాధ్యం కాదని, తొలుత దాఖలైన 5 పిటిషన్లను విచారిస్తామని సీజేఐ సంజీవ్‌ఖన్నా వెల్లడించారు. వక్ఫ్‌లో ముస్లిమేతరులను నియమించరాదని కూడా సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తదుపరి విచారణ వరకు వక్ఫ్ ఆస్తులను డీ నోటిఫై చేయబోమని కేంద్రం సుప్రీంకోర్టుకు వెల్లడించింది.

### జగన్ అక్రమాస్తుల కేసులో

# కీలక పరిణామం

- భారతి సిమెంట్స్ కార్పొరేషన్‌కు సంబంధించి ఈడీ కీలక ఉత్తర్వులు జారీ
- పునీత్ దాల్మియా కంపెనీలకు చెందిన రూ.793 కోట్ల ఆస్తులు జప్తు
- దాల్మియా భారత్ ఆస్తులను జప్తు చేసిన ఈడీ..
- రూ.377 కోట్ల విలువైన భూమి భారతి సిమెంట్స్‌లో
- క్విడ్ ప్రోకో జరిగిందన్న విషయాన్ని ఈడీ గుర్తించింది
- కడప జిల్లాలో అక్రమంగా సున్నపురాయి గనులు,
- భారతి సిమెంట్స్‌లో దాల్మియా సిమెంట్ పెట్టుబడి పెట్టింది
- 2011లో సీబీఐ కేసు నమోదు చేసింది. 2013లో చార్జిషీటు దాఖలు
- సీబీఐ ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈ కేసులో ఈడీ పూర్తిస్థాయిలో దర్యాప్తు
- భారతి సిమెంట్స్‌లో పెట్టుబడులు పెట్టినవారిపై దర్యాప్తు జరిపింది ఈడీ.
- సున్నపు రాయి గనుల లీజులో ఆయాచిత లబ్ది పొందిన వారి ఆస్తులు జప్తు
- 2010 నుంచి 2011 మధ్య హవాలా ద్వారా లావాదేవీలు జరిగాయి
- సీబీఐ చార్జ్‌షీట్‌లో వెల్లడి

**అక్రమాస్తుల కేసులో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బిగ్ షాక్ తగిలింది. పలు ఆస్తులను జప్తు చేస్తూ ఈడీ కీలక ఉత్తర్వులు జారీ చేసింది.**




**అమరావతి :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. భారతి సిమెంట్స్ కార్పొరేషన్‌కు సంబంధించి ఈడీ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. పునీత్ దాల్మియా కంపెనీలకు చెందిన రూ.793 కోట్ల ఆస్తులు జప్తు చేస్తున్నట్లు ఈడీ ప్రకటించింది. దాల్మియా భారత్ ఆస్తులను జప్తు చేసిన ఈడీ.. ఆ ఆస్తుల్లో దాదాపు రూ.377 కోట్ల విలువైన భూమి భారతి సిమెంట్స్‌లో క్విడ్ ప్రోకో జరిగిందన్న విషయాన్ని ఈడీ గుర్తించింది. కడప జిల్లాలో అక్రమంగా సున్నపురాయి గనులు, భారతి సిమెంట్స్‌లో దాల్మియా సిమెంట్ పెట్టుబడి పెట్టింది. 2011లో సీబీఐ కేసు నమోదు చేసింది. 2013లో చార్జిషీటు దాఖలు చేశారు. సీబీఐ ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈ కేసులో ఈడీ పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసింది. భారతి సిమెంట్స్‌లో పెట్టుబడులు పెట్టినవారిపై దర్యాప్తు జరిపింది ఈడీ. సున్నపు రాయి గనుల లీజులో ఆయాచిత లబ్ది పొందిన వారి ఆస్తులను కూడా జప్తు చేసింది. పునీత్ దాల్మియాకు, విజయసాయి రెడ్డికి మధ్య డీల్ కుదిరిందన్న విషయాన్ని సీబీఐ చెప్పింది. ఫ్రాన్స్‌కు చెందిన పాసిఫామ్‌కు వాటాలో కొంత భాగాన్ని దాల్మియా అమ్మింది. వచ్చిన సొమ్ములో రూ.55 కోట్లు జగన్‌కు బదిలీ చేశారని సీబీఐ అభియోగాలను మోపింది. 2010 నుంచి 2011 మధ్య హవాలా ద్వారా లావాదేవీలు జరిగాయని సీబీఐ చార్జ్‌షీట్‌లో వెల్లడించింది. ఐటీ సోదాల్లో లభ్యమైన డీల్‌కు సంబందించిన వివరాలు, ఆధారాలు బయటపడ్డాయి. దీంతో రూ.793 కోట్ల ఆస్తులు జప్తు చేస్తున్నట్లు ఈడీ ప్రకటించింది.

### గోల్డ్ టైమ్.. ఎవడ్రా ఆపేది అంటూ....

# పాత రికార్డులను బద్దలు కొడుతున్న బంగారం ధర..

**ఇప్పుడంతా గోల్డ్ టైమ్ నడుస్తోంది. ఎక్కడ చూసినా.. ఎక్కడ విన్నా ఒకటే మాట..! బంగారం ధర లక్ష రూపాయలకు పోతుందట కదా అనే మాటే వినిపిస్తోంది. ఈ టైమ్‌లో బంగారాన్ని కొనడమే కాదు.. అమ్మడం కూడా ఎక్కువగానే జరుగుతోంది..**

ఎంతెంత దూరం.. ఇంకాస్త దూరం అన్నట్టుగా లక్ష దిశగా పరుగులు పెడుతోంది బంగారం ధర. మనల్ని ఎవడ్రా ఆపేది అంటూ పాత రికార్డులను బద్దలు గొడుతూ జెట్ స్పీడ్‌గా దూసుకుపోతోంది. దానికి సంబంధించిన బ్రేకింగ్స్ ఇప్పుడు చూస్తున్నాం.. లక్ష రూపాయల దిశగా కంటిన్యూ అవుతోంది గోల్డ్ రన్. ఆల్‌టైమ్ హైలో బంగారం ధరలు ఉన్నాయి. నిన్నటి పోలిస్తే పది గ్రాముల బంగారం ధరం 710 రూపాయలు పెరిగింది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 98 వేల 380కు చేరుకుంది. లక్షకు కేవలం 1620 రూపాయల దూరంలో ఉంది గోల్డ్ రేట్. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 91 వేల 110కు చేరుకుంది. దీంతో బెంబేలెత్తిపోతున్నారు కొనుగోలు దారులు. త్వరలోనే పెళ్లిళ్ల సీజన్ స్టార్టవుతుండడంతో బంగారం కొనేది ఎట్లా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దిగువ, మధ్యతరగతి జనం. అటు వెండి ధర సైతం తగ్గేదే లేదంటూ బంగారంతో పోటీ పడుతోంది. ప్రస్తుతం హైదరాబాద్ మార్కెట్‌లో కిలో వెండిధర 98 వేల 200 గా ఉంది. పెళ్లిళ్ల సీజన్‌లో జనానికి చుక్కలు చూపిస్తోంది పసిడి ధర.



గతేడాది కాస్త తగ్గుముఖం పట్టినట్టు కనిపించడంతో.. సీజన్‌కి ముందే కొనేసుకుందాం అనుకున్నా రంతా. కానీ గోల్డ్ ధర "రన్ రాజా రన్" అంటూ దౌడ్ తీస్తోంది. దీంతో శుభకార్యాలకు బంగారం కొనాలంటే బెంబేలెత్తిపోతున్న పరిస్థితి. మరోవైపు ఈ నెలాఖర్లో అక్షయ తృతీయ రాబోతోంది. ఒక్క గ్రామైనా బంగారం కొనేతీరాలన్న బలమైన సెంటిమెంట్ భారతీయులకు ఉంటుంది. కానీ గోల్డ్ రేట్ చూస్తుంటే..కొనేటట్టు కనిపించడం లేదని వాపోతున్నారు పసిడి ప్రియులు.

# మందుబాబులకు బ్యాడ్ న్యూస్

**- లిక్కర్ ధరలు పెంపు..!**

**తెలంగాణలో లిక్కర్ ధరలు పెరిగే అవకాశం కనిపిస్తుంది. అయితే బిగ్ రిలీఫ్ ఏంటి అంటే.. చీఫ్ లిక్కర్‌కు ధరల పెంపు నుంచి పూర్తిగా మినహాయింపు ఉంటుందట. ధరల పెంపుపై బేవరేజెస్ కార్పొరేషన్ అధికారులు కసరత్తు చేస్తున్నారు. త్వరలో ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నారు.**





తెలంగాణలో మందుబాబులకు బ్యాడ్ న్యూస్. ఇటీవలే బీర్ల ధరలు పెరగ్గా.. తాజాగా ఇతర లిక్కర్ ధరలు కూడా పెంచేం దుకు ప్రభుత్వం సమాయత్త మవుతోంది. అయితే బడుగు వర్గాలు ఎక్కువగా సేవించే.. చిఫ్ లిక్కర్ ధరలో ఎలాంటి సవరణ ఉండదని సమాచారం. ఎక్కువ ధరలు కలిగిన లిక్కర్ పైనే.. కాస్త పెంపు ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఈ అంశంపై మదింపు జరుగుతుంది. ఎంఆర్పీ ధర ఆధారంగా రేట్ల పెంపు ఉంటుంది. బాటిల్ రేటు రూ.500 కంటే ఎక్కువ ఉన్న లిక్కర్‌పైన కనీసం 10 శాతం పెంచాలన్నది ప్రభుత్వ ఆలోచనగా చెబుతున్నారు. రెండు, మూడు రకాల ధరల పెంపు ప్రపోజల్స్ అధికారులు ప్రభుత్వం ముందు ఉంచనున్నారు. ఆయా విధానాల్లో ఎంత ఆదాయం సమకూరుతుందో కూడా రిప్రజెంటేషన్ ఇస్తారు. వాటిపై ప్రభుత్వం రివ్యూ చేసి.. ఫైనల్‌గా నిర్ణయం తీసుకుంటుంది. లిక్కర్‌పై రేట్ల పెంపు ద్వారా ప్రభుత్వ ఖజానాకి ఏడాదికి రూ. 2000 కోట్ల మేర అదనపు ఆదాయం సమకూరుతుంది అన్నది అధికారుల అంచనా. ఫిబ్రవరి నెలలో తెలంగాణలో బీర్ల రేట్లు పెరిగిన విషయం తెలిసిందే. దాదాపు 15 శాతం వరకు రేట్లు పెంచారు. ఈ ధరల పెరగడంతో ఒక్కో బీరుపై సగటున రూ.20 నుంచి రూ.30 వరకు ధర పెరిగింది. గతంతో పోలిస్తే ముడి సరుకుల ధరలు పెరగడంతో%ా% రాష్ట్ర ప్రభుత్వం ఐదేళ్ల తర్వాత బీర్ల ధరల పెంపు నిర్ణయం తీసుకుంది. లిక్కర్ సప్లై చేసే కంపెనీల నుంచి విజ్ఞప్తులు, పక్క రాష్ట్రాల్లో ధరలపై రీసెర్చ్ చేసిన కమిటీ ప్రభుత్వానికి రిపోర్ట్ ఇవ్వడంతో 15 శాతం ధరలు పెంచుకోవచ్చని చెప్పింది.

### జగద్గురు ఆది శంకరాచార్య మఠం

# రథోత్సవాలకు ఆహ్వానం..

**ఏప్రిల్ 30 నుంచి మే 2 వరకు వేడుకలు**

**సికింద్రాబాద్‌లో వెంకుసా ఎస్టేట్స్ కౌకూర్ గ్రామం బొలారంలో ఉన్న కాలడి శ్రీ ఆదిశంకర మఠం.. ఏప్రిల్ 30 నుండి మే 2 వరకు మొదటి రథోత్సవ ఉత్సవాలు, శంకర జయంతి వేడుకలు జరుపుతున్నారు. మొత్తం 3 రోజుల పాటు పాటు జరిగే ఈ కార్యక్రమాలకు సంబంధించిన పూర్తి వివరాలు ఈ కింద తెలుసుకోవచ్చు..**




**సికింద్రాబాద్ :** ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, తత్వవేత్త, జగద్గురు శ్రీ ఆది శంకరాచార్యుల బోధనలు భావితరాలకు అందించేందుకు సికింద్రాబాద్‌లో వెంకుసా ఎస్టేట్స్ కౌకూర్ గ్రామం బొలారంలో కాలడి శ్రీ ఆదిశంకర మఠం కృషి చేస్తుంది. దీనిలో భాగంగా కాలడి శ్రీ ఆదిశంకర మఠంలో ఏప్రిల్ 30 నుండి మే 2 వరకు జరిగే మొదటి రథోత్సవ ఉత్సవాలు జరుపుతున్నారు. మొత్తం 3 రోజులపాటు జరిగే ఈ కార్యక్రమానికి స్వామీ స్థితప్రగ్నానంద సరస్వతి, ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే ఎమ్ రాజశేఖర్ రెడ్డి, లోక కేరళ సభ సభ్యులు కే సురేందర్, కల్చరల్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, శ్రీమతి కృష్ణవేణి, నరసింహారావు ముఖ్య అతిథులుగా విచ్చేయనున్నారు. ఈ కార్యక్రమంలో కల్చరల్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ మామిడి హరికృష్ణకు శ్రేష్టాచార్య 2025 అవార్డు ప్రధానం చేయనున్నారు. అలాగే శంకర జయంతి వేడుకలు సైతం నిర్వహిస్తున్నారు. ఈ వేడుకలకు భక్తులను ఆహ్వానిస్తూ కాలడి శ్రీ ఆదిశంకర మఠం ప్రకటన జారీ చేసింది. మొత్తం 3 రోజుల పాటు పవిత్ర హోమాలు, పూజలు, అన్నదానం, రథోత్సవం కార్యక్రమాలు ప్రత్యేకంగా నిర్వహించనున్నారు. భక్తులకు ప్రత్యేక సేవలను బుక్ చేసుకోవడానికి వెసులుబాటు కల్పించారు. అలాగే శ్రీచక్ర పూజ %ూ% చండీ హోమం, గణపతి హోమం, గోదేవి పూజ, ఏకాదశ రుద్రాభిషేకం.. పూజలు, హోమాలకు స్పాన్సర్ కూడా చేయవచ్చు. పరిమిత టిక్కెట్లు అందుబాటులో ఉన్నందున్న భక్తులు స్లాట్‌ను రిజర్వ్ చేసుకోవడానికి ముందుగానే బుక్ చేసుకోవల్సి ఉంటుంది.

# సైలెంట్ గా మీ బరువు పెంచే ఫుడ్స్ ఇవే..!

**వెంటనే జాగ్రత్తపడండి..**



వైట్ బ్రెడ్ అనేది చాలా మందికి అల్పాహారం రూపంలో ఇష్టమైన ఆహారం. అయితే ఇది పూర్తిగా మైదాతో తయారవుతుంది. ఇందులో ఉన్న రిఫైన్డ్ కార్బోహైడ్రేట్లు రక్తంలో చక్కెర స్థాయిని వేగంగా పెంచుతాయి. దీని వల్ల ఆకలి త్వరగా వేయటం, మళ్లీ తినే తత్వం పెరగడం జరుగుతుంది. ఇలా పదే పదే తినడం వల్ల శరీర బరువు మెల్లిగా పెరుగుతుంది. పాలు లేదా జామ్‌తో కలిపి తినడం వల్ల ఇంకా ఎక్కువ చక్కెర శరీరంలోకి చేరుతుంది. ఇక పాస్తా విషయానికి వస్తే ఇది కూడా మైదా, ఆలివ్ ఆయిల్, చీజ్ వంటి పదార్థాలతో తయారవుతుంది. ఇవన్నీ అధిక కార్బోహైడ్రేట్లు, కొవ్వుతో కూడి ఉంటాయి. పాస్తా ఎక్కువగా తినడం వల్ల శరీరానికి అధిక శాతం కేలరీలు చేరుతాయి. దీంతో పాటు ఫైబర్ తక్కువగా ఉండటం వల్ల జీర్ణక్రియ సరిగా జరగదు. దీని ఫలితంగా ఫ్యాట్ పెరిగి బరువు పెరగడానికి దోహదపడుతుంది. బేకరీ ఫుడ్స్ అంటే కేకులు, పేస్ట్రీలు, పఫ్‌లు, బన్లు మొదలైనవి. ఇవి చూడడానికి ఆకర్షణీయంగా ఉంటాయి, తినడానికి రుచిగా కూడా ఉంటాయి. కానీ వీటిలో చక్కెర, మైదా, ఘీ, బటర్ వంటి పదార్థాలు అధికంగా ఉంటాయి. ఇవి శరీరానికి తాత్కాలికంగా శక్తిని ఇచ్చినా మలబద్ధకాన్ని పెంచి కొవ్వును నిల్వ చేసే విధంగా పని చేస్తాయి. దీని వల్ల శరీర బరువు పెరగడం జరుగుతుంది. రెడ్ మీట్ అంటే మటన్, బీఫ్, పోర్క్ వంటి మాంసాలు. ఇవి ప్రొటీన్లు ఉన్నా ఇందులో ఉన్న సాచ్యురేటెడ్ ఫ్యాట్ అధికంగా ఉంటుంది. రెగ్యులర్‌గా ఇవి తినడం వల్ల బరువు పెరగటమే కాకుండా హృదయ సంబంధిత సమస్యలు వచ్చే అవకాశాలు కూడా ఉంటాయి. ఫ్రై చేసి తినడం వల్ల దీనిలోని ఫ్యాట్ శాతం మరింత పెరిగి మెటబాలిజాన్ని మందగించేస్తుంది. స్వీట్ గా ఉండే కూల్‌డ్రింక్స్ కూడా బరువు పెరగడానికి కీలకమైన కారకం. ఇవి తాగడానికి కూలుగా, స్వీట్ గా ఉన్నా ఇందులో అధికంగా హై ఫ్రుక్టోస్ కార్న్ సిరప్ లేదా చక్కెర వాడుతారు. ఇవి శరీరంలో త్వరగా గ్లూకోజ్‌గా మారి ఫ్యాట్‌గా నిల్వవుతాయి. వేసవిలో తరచూ వీటిని తాగడం వల్ల డీహైడ్రేషన్ కాకుండా బరువు పెరగడం జరుగుతుంది. ప్రాసెస్ చేసిన ఫుడ్.. రెడీ టు ఈట్, ప్యాకెజ్డ్ ఐటమ్స్ కూడా బరువుని పెంచే ప్రమాదం కలిగి ఉంటాయి. ఇవి ఎక్కువగా ప్రిజర్వేటివ్ లు, సోడియం, ఫ్లేవరింగ్ ఏజెంట్స్‌తో తయారవుతాయి. దీని వల్ల మానవ శరీరానికి అవసరమైన పోషకాలు అందకపోవడంతో పాటు.. పొట్ట చుట్టూ ఫ్యాట్ పేరుకుపోతుంది. దీంతో బరువు మెల్లిగా పెరుగుతుంది. ఈ రకమైన ఆహార పదార్థాలను మితంగా తీసుకోవడం ద్వారా శరీర బరువును నియంత్రణలో ఉంచుకోవచ్చు. ఆరోగ్యంగా ఉండాలంటే నూనె తక్కువగా ఉండే ఆహారాలు, తాజా పండ్లు, కూరగాయలు, తక్కువ ప్రాసెసింగ్ ఉన్న పదార్థాలు తీసుకోవడం మంచిది.

# తెగుతున్నాయా...లేక తెంపుతున్నారా...!

**6 నెలల వ్యవధిలో 3 సార్లు హంద్రీనీవా కాలువకు గండి**

**ఆందోళనకు గురవుతున్న సోమందేపల్లి మండల రైతులు**





**సోమందేపల్లి ఏప్రిల్ 17 సూర్య న్యూస్ :** మండల శివారులో హంద్రీనీవా కాలువ కోతకు గురై గండి పడింది. 6 నెలల కాలంలో హంద్రీనీవా కాలువ 3 సార్లు తెగడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. హంద్రీనీవా కాలువ తెగుతున్నాయా? లేక తెంపుతు న్నారా? అనే అనుమానాలు లేకపోలేదు. కాలువ నుంచి నీరు వృధాగా ప్రవహిస్తోంది. నీరు పెద్ద ఎత్తున కిందకు పోతూ పంట పొలాలను ముంచెత్తుతోంది. కృష్ణా జలాలు వంకల పాలవుతున్నాయి. భారీగా నీరు ప్రవహించడంతో 20 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో వరి దెబ్బతిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి కాలువ గండికి అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు. ఒకవేళ గుర్తుతెలియని వ్యక్తులు ఎవరైనా హంద్రీనీవా కాలువను తెంపుతూఉంటే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను రైతులు కోరుకుంటున్నారు.

## మసీదులకు ఎమ్మెల్యే జూలకంటి

# ఆర్థిక సహాయం...!

**హర్షం వ్యక్తం చేసిన ముస్లిం సోదరులు**

**మాచర్ల ఏప్రిల్ 17 సూర్య న్యూస్ :** పట్టణంలోని మసీదులకు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి గురువారం ఆర్థిక సాయం అందజేశారు. రంజాన్ పర్వదినం



సందర్భంగా ముస్లిం సోదరులు పట్టణంలోని 15 మసీదులకు విద్యుత్ బకాయిలు ఉన్నాయని ఎమ్మెల్యే జూలకంటి దృష్టికి తీసుకురాగా తాను ఆర్థిక సాయం చేస్తానని ప్రకటించాడు. అందులో భాగంగా 15 మసీదులకు సంబంధించి రూ.1.15 లక్షల నగదును స్థానిక మర్కస్ మసీదులో ఆయా మసీదుల నిర్వాహకులకు అందజేశారు. అనంతరం ముస్లిం సోదరులు హర్షం వ్యక్తం చేసి, ఎమ్మెల్యే బ్రహ్మానంద రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు, పలువురు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా

# నేడు నిరసన ర్యాలీ

**కుల మతాలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలి**

**ఉదయగిరి ఏప్రిల్ 17 సూర్య న్యూస్** లౌకిక వ్యవస్థకు భంగం కలిగిస్తూ, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా చేసిన వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ, ఉదయగిరిలో ఈ నెల




18వ తేది శుక్రవారం సాయం కాలం నాలుగు గంటల నుండి ఉదయగిరి గవర్నమెంట్ హై స్కూల్ గ్రౌండ్ నుండి జరుగు నిరసన ర్యాలీలో కులాలకు, మతాలకు అతీతంగా హిందువులు, ముస్లింలు, క్రైస్తవ సోదరులందరూ కలిసికట్టుగా పాల్గొని తమ నిరసనను తెలియజేయాలని, ఈ వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా తమ గళం విప్పి ప్రభుత్వం దృష్టికి తీసుకుని పోవడానికి అందరూ కలిసికట్టుగా పాల్గొనాలని,ఈ సందర్భంగా జాయింట్ యాక్షన్ కమిటీ తరపున విజ్ఞప్తి చేశారు . అలాగే ర్యాలీ అనంతరం వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా జరుగు అవగాహన సదస్సులో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు .ఈ అవగాహన సదస్సులో డాక్టరు జి సుధాకర్ రెడ్డి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు అడ్వకేట్ కె.వి శేషారెడ్డి, మరియు షేక్ సుభాన్ పాల్గొని విషయాన్ని అవగాహన పరుస్తారని తెలిపారు.

## ప్రగతిశీల విద్యార్థి సంఘం నాలుగో జాతీయ మహాసభలు

## కేరళ రాష్ట్రం త్రివేండ్రంలో మే 9 నుంచి 11వ తేదీ

# జాతీయ మహాసభలు జయప్రదం చేయండి

**ధర్మవరంఏప్రిల్ 17సూర్య న్యూస్** పట్టణం లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ మహాసభలు కరపత్రం విడుదల చేయడం జరిగింది. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు



మంజుల నరేంద్ర మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూతన జాతీయవిద్యా విధానం ఏకపక్షంగా అమలు చేస్తుందని అన్నారు. దీనికరణంగా ప్రభుత్వ విద్యా సర్వనాశనం అయ్యింది. అలాగే దేశంలో ని ప్రభుత్వ ఆస్తిని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా అమ్మేస్తుంది. ఇలాంటి నేపథ్యంలో బీజేపీ నుండి దేశాన్ని కాపాడుకోవాల్సిన భాద్యత దేశంలోని విద్యార్థి, యువతపై వున్నదనిపేర్కొన్నారు. కావున ప్రభుత్వ విద్యను, దేశాన్ని కాపాడుకుందాం, నూతన జాతీయవిద్యా విధాన్ని రద్దు చేయాలనీ, దేశంలో బీజేపీ కి వ్యతిరేకంగా భవిష్యత్ ఉద్యమ ప్రణాళికను రూపొందించు కోవడానికి ఈ మహాసభలు వేదిక అవుతుందని తెలిపారు. దేశావ్యాప్తంగా అన్ని రాష్ట్రాలనుండి 950 మంది ప్రతినిధులు హాజరు అవుతున్నారని అన్నారు.అలాగే జీవో నెంబర్ 77 ను తెచ్చి పిజీ, ఎం బి ఏ, ఎం సి ఏ లాంటి ఉన్నత చదువులలు చదవాలనే పేద మధ్యతరగతి విద్యార్థులకు స్కాలర్షిప్స్ రావడానికి రాకపోవడానికి కారణమైన జీవోరద్దు చేయాలని డిమాండ్ చేశారు. 32మంది బలిదానం వల్ల సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రయివేట్ పరంకాకుండా ఆపాలని కోరారు.విభజన హక్కు చట్టంలో పొందవలసిన విధంగా సెయిల్ ఆధ్వర్యంలో కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మించడం వల్ల వెనుక బడిన రాయలసీమ జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లభించి వలసలు ఆగుతాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో విద్యారంగా నిరుద్యోగ సమస్యల కోసం పిఎస్ యు చేసే పోరాటలకు విద్యార్థులు, నిరుద్యోగ యువత సిద్ధం కావాలని పిలుపునీచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నందకిషోర్, ప్రశాంత్, గిరీష్, మహేంద్ర, నరసింహ పాల్గొన్నారు.

# అన్ని వర్గాలకు సమన్యాయం కూటమితోనే సాధ్యం

**ఎస్సీ వర్గీకరణ ఆ వర్గాలకు ఎంతో మేలు చేస్తుంది - ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు**

**పత్తికొండ ఏప్రిల్ 17సూర్య న్యూస్ :** రాష్ట్రంలో అన్ని వర్గాలకు సమన్యాయం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఎమ్మెల్యే కె.ఈ .శ్యామ్ కుమార్ అన్నారు. గురువారం పత్తికొండ టిడిపి కార్యాలయంలో టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముత్యాల తిరుపాలతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ పోరాటం మొదలైన రోజే వర్గీకరణకు తన వంతు సహకారం అందిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారని ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు వర్గీకరణ ఆయన హయంలోనే చేశారన్నారు. గత వైసిపి హాయంలో రాష్ట్రం అన్ని రకాలుగా వెనుకబాటుకు గురైందని రేషన్ గుంతలు పడ్డ రోడ్లకు గంపెడు మట్టి కూడా వేయని దుస్థితిలో పాలన సాగింది అన్నారు. దీంతో చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు టిడిపికి పట్టం కట్టారున్నారు.అధికారంలోకి రాగానే చంద్రబాబు నాయుడు కోట్ల రూపాయలు వెచ్చించి రహదారులు మరమ్మతులు చేశారని. గ్రామ గ్రామాన సిసి రహదారులు ఏర్పాటు చేశారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛన్ల పెంపుదల ఉచిత గ్యాస్ సిలిండర్ లో అందించారన్నారు. రానున్న రోజుల్లో చంద్రబాబు పాలనలో



రాష్ట్రం దేశంలోనే అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలుస్తుంది అన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు రామానాయుడు. ఎస్సీ సెల్ నాయకులు బోనాల కాశి హెూసురుఅంజి, ఉచ్చిరప్ప కడవల సుధాకర్, రాంపల్లి తిరుపాలు,హెూటల్ సుధా ,శ్రీనివాసులు గౌడ్, జగ్గిలి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సారైటీలో గెస్ట్ లెక్చర్‌చే...

# స్ట్రక్చర్స్ అనే అంశము

**ప్రొద్దుటూరు ఏప్రిల్ 17 సూర్య న్యూస్ :** కొత్తపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం న డేటా






స్ట్రక్చర్స్ అనే అంశము పైన ఎన్ఐటి వరంగల్ సిఎస్ఈ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ ఆర్.బి.వి. సుబ్రహ్మణ్యం చే మొదటి సంవత్సరము సి.ఎస్.ఈ, ఏఐ మరియు ఎంఎల్ విద్యార్థులకు గెస్ట్ లెక్చర్ నిర్వహించడము జరిగినది అని ప్రిన్సిపాల్ డాక్టర్. పాండు రంగన్ రవి పేర్కొన్నారు.గెస్ట్ లెక్చర్ లో భాగంగా ప్రొఫెసర్ మాట్లాడుతూ విద్యార్థులకు డేటా స్ట్రక్చర్ రియల్ టైమ్ అప్లికేషన్స్ వినియోగించి అరిఫిషల్ ఇంటలిజెన్స్ సిస్టమ్ డెవలపింగ్,సాఫ్ట్వేర్ ఇండస్ట్రీస్ లో డేటా స్ట్రక్చర్స్ అల్గారిథమ్స్ ప్రాముఖ్యతను అలాగే క్లిష్టమైన సమస్యలను డేటా స్ట్రక్చర్స్ అల్గారిథమ్స్ ఉపయోగించి సమస్యలకు పరిస్కారం తెలుసుకోవడము మొదలగు అంశలను సవివరంగా తెలియజేసారు.ఈ కార్యక్రమములో సి.ఎస్.ఈ హెచ్ఓడి డా.వై.సుబ్బారెడ్డి,కో ఆర్డినేటర్ సునీల్ డిపార్ట్మెంట్ అధ్యాపకులు పాల్గొన్నారు.చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి,కరస్పాడెంట్ వీరకళ్యాణ్ రెడ్డి ఇటువంటి గెస్ట్ లెక్చర్స్ ను విద్యార్థులు సద్వినియోగము చేసుకోవాలని కోరారు.

## తన అభిమాన నేత జ్యోతులనవీన్ పుట్టినరోజు సందర్భంగా

## రక్తదానం, యాచకులకు అన్నదానం నిర్వహించిన

# మిండి నరేంద్ర

**జగ్గంపేట ఏప్రిల్ 17 సూర్య న్యూస్:** జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ పుట్టినరోజు సందర్భంగా





ఆయన వీరాభిమాని జిల్లా ఐటీడీపీ కార్యదర్శి మిండి నరేంద్ర పలు సేవా కార్యక్ర మాలు నిర్వహించారు. ధన్వం తరి రక్తదానం శిబిరంలో తన రక్తాన్ని దానం చేశారు. అనంతరం అనాథలకు, యాజకు లకు అన్నదానం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మిండి నరేంద్ర మాట్లాడుతూ తన అభిమాన నాయకుడు, యంగ్ అండ్ డైనమిక్ లీడర్, జ్యోతుల నవీన్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా తన అభిమానాన్ని పలు సేవా కార్యక్రమాలు ద్వారా చాటుకున్నానని జ్యోతుల నవీన్ అన్న యువతకు ఆదర్శంగా నిలిచారని తండ్రికి తగ్గ తనయుడిగా రాజకీయాల్లో రాణిస్తూ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా ఆడబిడ్డలకు పెళ్ళికానుక, విద్యార్థులకు మౌలిక వసతులు, నిరుద్యోగులకు మెగా డీఎస్సీ ఉచిత కోచింగ్ ఇలా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారిని ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు సాగాలని నరేంద్ర పిలుపునిచ్చారు. నరేంద్ర చేసిన సేవా కార్యక్రమాల్లో భాగంగా పలువురి ప్రాణాలు కాపాడే రక్తదానం, అనాథల ఆకలి తీర్చే అన్నదానం చేసిన నరేంద్రను పలువురు అభినందించారు.

# పల్నాడు రైతుల దృక్పథం మారాలి

**..ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి**

**మాచర్ల ఏప్రిల్ 17 సూర్య న్యూస్ :** పల్నాడు రైతులు సాంప్రదాయ వ్యవసాయానికి స్వస్తి చెప్పి.., సెరీ కల్చర్, హార్టికల్చర్ రంగాల వైపు మొగ్గు చూపాలని ఎమ్మెల్యే జూలకంటి కోరారు. ప్రకృతి వ్యవసాయానికి పెద్దపీఠ వేసేలా వ్యవసాయ అధికారులు ప్రోత్స హించాలని సూచించారు. ప్రకృతి



వ్యవసాయ క్షేత్రాన్ని ఒకదానిని ఫైలెట్ ప్రాజెక్టుగా ఏర్పాటు చేసి.., నియోజకవర్గం రైతాంగానికి అవగాహన సదస్సులను నిర్వహించి, అవగాణ పరచే చర్యలు తీసుకోవాలన్నారు. పత్తి, మిరప పంటలను తగ్గించి.., పట్టు ఉత్పత్తి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని కోరారు.అనంతరం సబ్సిడీ పై 35 మంది రైతులకు మంజూరైన 41 లక్షల విలువ చేసే వ్యవసాయ యంత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడి జగదీశ్వర్ రెడ్డి, రెంటచింతల, వెల్దుర్తి, దుర్గి, మాచర్ల రూలర్ మండాల నుంచి వ్యవసాయ శాఖ ఏవోలు, రైతులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు సహకరించిన...

# కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు

**-ప్రత్తిపాడు నియోజకవర్గ దళిత నాయకులు**

**ప్రత్తిపాడు ఏప్రిల్ 17 సూర్య న్యూస్:** దళితుల అభ్యున్నతి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందని ఎస్సీ వర్గీకరణ బిల్లు మంత్రి మండలి ఆమోదంతో మరోసారి రుజువైందని



ప్రత్తిపాడు నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షుడు బొండాడ నారాయుడు, కాకినాడ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి బచ్చల నాగశివ, రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి నూకతాటి ఈశ్వరుడు,ఎస్సీ నాయకులు పలివెల సతీష్,రాజాల చిట్టిబాబు అన్నారు.ఈ సందర్భంగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో దళిత నాయకులతో సమావేశమై కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియచేసారు.ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్ కు కేబినెట్ ఆమోదం తెలిపినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, ఎమ్మెల్యే సత్యప్రభకి రుణపడి ఉంటామని అన్నారు.సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) వర్గీకరణకు సంబంధించిన ముసాయిదా ఆర్డినెన్స్ ను రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపినందుకు దళిత నాయకులతో కలిసి వారు హర్షం వ్యక్తం చేశారు.షెడ్యూల్డ్ కులాల్లోని 59 ఉపకులాల మధ్య సామాజిక అంతరాలు,వెనుకబాటుతనం ఆధారంగా వర్గీకరణ చేపట్టారని,ఇందుకు సంబంధించి గతంలో నియమించిన జస్టిస్ రాజీవ్ రంజన్ మిశ్రా ఏకసభ్య కమిషన్ నివేదిక,సుప్రీంకోర్టు తీర్పులను పరిగణనలోకి తీసుకుని, జాతీయ ఎస్సీ కమిషన్ సూచనల మేరకు ముసాయిదా ఆర్డినెన్స్ ను సిద్ధం చేసారని తెలిపారు.ఈ వర్గీకరణ ప్రకారం 59 ఉపకులాలను మూడు గ్రూపులుగా విభజించారని, గ్రూప్–1లోని 12 ఉపకులాలకు 1 శాతం,గ్రూప్–2లోని 18 ఉపకులాలకు 6.5 శాతం,గ్రూప్–3లోని 29 ఉపకులాలకు 7.5 శాతం రిజర్వేషన్లు వర్తింపజేయనున్నట్లు వారు తెలిపారు.విద్య,ఉద్యోగాల్లో రిజర్వేషన్ ఫలాలు అన్ని ఉపకులాలకు సమానంగా అందేలా 200 పాయింట్ల రోస్టర్ విధానాన్ని అమలు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు.ఎస్సీ ఉపకులాల ఏకీకృత,సమానమైన పురోగతి కోసం ఈ నిర్ణయం తీసికోవడం ద్వారా రాజ్యాంగ లక్ష్యాలను సాధించగలమని భావిస్తున్నట్లు వారు సంతోషం వ్యక్తం చేశారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ దళితులకు పెద్దపీట వేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జెడ్డా రాజేంద్రప్రసాద్, చింతపల్లి నూకారావు,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతు వెన్ను విరిచిన దుర్మార్గుడు జగన్ రెడ్డి..!

**ఎమ్మెల్యే జూలకంటి ఆగ్రహం..!**

**మాచర్ల ఏప్రిల్ 17 సూర్య న్యూస్ :** ఐదేళ్ల వైసీపీ పాలనలో అన్నివిధాలుగా రైతుల వెన్ను విరిచిన దుర్మార్గ పాలకుడు మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి దుయ్యపట్టారు. గురువారం నియోజకవర్గ పరిధిలోని దుర్గి ఎంపీడీవో కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాయితీ పై వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొని, రైతులకు పరికరాలను అందజేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., వ్యవసాయాన్ని కూల్చి.., రైతాంగాన్ని దగా చేసి హరితాంధ్రను ఎడారిగా మార్చారని జగన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సున్న వడ్డీతో రుణాలకు మంగళం పాడి.., ధరల స్థిరికరణ, ప్రకృతి విపత్తులకు నిధులు కేటాయించకుండా రైతులను దారుణంగా మోశాడని




ధ్వజమెత్తారు. 2014 %-% 2019 వరకు తెలుగుదేశం ప్రభుత్వ హయంలో హార్టికల్చర్, సెరి కల్చర్,ఆక్వా కల్చర్ వంటి వ్యవసాయ అనుబంధ రంగాలన్నీ ఘనీయంగా వృద్ధిని పుంజుకున్నాయని చెప్పారు. జగన్ రెడ్డి గద్దెనెక్కిన తరువాత వాటిని గాలికొదిలేసి.., రైతులను సర్వనాశనం చేశారని చెప్పారు. వెలిగొండ, పోలవరం వంటి బహుళార్ధక సాధక ప్రాజెక్టులన్నింటినీ అటకెక్కించి.., చోద్యంచూశారని విమర్శించారు. తోడలు కొట్టి.,., మీసాలు దువ్విన ఇరిగేషన్ శాఖ మాజీ మంత్రి అనిల్ కుమార్ ఇప్పుడు ఎక్కడ ఉన్నాడో తెలియని పరిస్థితి అని ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అధికారులు, రైతులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జి.ఓ. నెంబర్ 30 ని...
# సద్వినియోగం చేసుకోండి

**తాహశిల్దార్ హనుమంతు**

**చౌడేపల్లి ఏప్రిల్ 17 సూర్య న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 30ని సద్వినియోగం చేసుకోవాలని అర్హులకు చౌడేపల్లి తహశిల్దారు సూచించారు. గురువారం



తహశిల్దార్ మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా నిరభ్యంతర ప్రభుత్వ భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకొని ఉంటే వాటికి సంబంధించిన వివరాలను తెలియజేస్తూ ప్రభుత్వానికి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవా లన్నారు. తద్వారా రెవెన్యూ యంత్రాంగం పరిశీలించి సంబంధిత ఇంటి నిర్మాణానికి అర్హతను బట్టి తగిన యాజమాన్యపు హక్కులను కల్పించే ధ్రువపత్రాలను అందజేస్తుందని తెలిపారు. అయితే గ్రామీణ పట్టణ ప్రాంతాలవారీగా కనీస రుసుం ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. ఎంతోకాలంగా తమ నివాసాలకు ఎలాంటి అధికారిక పత్రాలు లేకుండా ఆందోళన చెందే వారికి ఈ అవకాశం శు భ పరిణామం అన్నారు. కులమతాలకతీతంగా రాజకీయ భేదాభిప్రాయాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరూ జీవో నెంబర్ 30ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే పని దినాలలో తహశిల్దార్ కార్యాలయాన్ని సంప్రదించాల్సిందిగా కోరారు.

## ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్
# నూతన అధ్యక్షుడు ఎంపిక



**గుత్తి ఏప్రిల్ 17 సూర్య న్యూస్** పట్టణానికి చెందిన స్వచ్ఛంద సేవకుడు సయ్యద్ షేక్షావలి ని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ గుత్తి పట్టణ అధ్యక్షుడిగా నేషనల్ ప్రెసిడెంట్ హాజీ మహమ్మద్ ముజాహిద్, నేషనల్ చైర్మన్ షోయబ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. షేక్షావలి మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాకు పట్టణ అధ్యక్షుడు పదవి ఇచ్చినందుకు ఎల్లప్పుడూ గుత్తి ప్రజలకు అందుబాటులో ఉండి నా దృష్టికి ఏదైనా సమస్య తీసుకుని వస్తే ఆ సమస్యను కచ్చితంగా పరిష్కరించే విధంగా నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని త్వరలో గుత్తి పట్టణ కమిటీలు కూడా ఏర్పాటు చేస్తానని పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

## తిరుమలగిరి ఆలయ ఈవోపై
# భక్తుల ఆగ్రహావేశాలు

**ఎన్టీఆర్ బ్యూరో ఏప్రిల్17 సూర్య న్యూస్ :** జగ్గయ్యపేట నియోజకవర్గంలోని తిరుమలగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య వార్షిక కళ్యాణ మహోత్సవం



సందర్భంగా చివరి రోజు అయిన గురువారం పవ ళింపు సేవకు తిరుమలగిరి మరియు పరిసర ప్రాంతాల నుండి మూడు వేల మందికి పైగా భక్తులు రావడం ఆనవాయితీ.కానీ లెక్కలేనిత నంగా 500 మందికి సరిపోయే ఆహారాన్ని ఈఓ వరప్రసాధ రావు వండించటం జరిగిందని భక్తులు వాపోతున్నారు.చక్ర పొంగలి కూడా ఉదయం ఎప్పుడో తయారు చేశారు ఆది ప్లాస్టిక్ కవర్ లో వేస్తే జిగట జిగటగా ఉన్నదని భక్తులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఈవోలో మార్పు రాకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని భక్తులు ఆగ్రహిస్తున్నారు. అంతేకాకుండా అతని వంది మాగదులు కూడా దేవాలయాన్ని ఇష్టానుసారం పరిపాలన చేస్తున్నారు.భక్తులు ప్రశ్నిద్దామని ఆలయ ఈవో కార్యాలయం వచ్చేసరికి కారులో వెళ్లిపోయారని సమాచారం.

## రైట్ టు ఫోరం ఫర్ ఆర్టీఐ రాష్ట్ర...
# ప్రధాన కార్యదర్శిగా షేక్ కరీముల్లా

**కడప బ్యూరో ఏప్రిల్ 17 సూర్య న్యూస్ :** రైట్ టు ఫోరం ఫర్ ఆర్టీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా షేక్ కరీముల్లా ను నియమించినట్లు ఆర్ ఎఫ్ ఆర్టీఐ వ్యవస్థాపక అధ్యక్షులు



పాపిరెడ్డి రాజశేఖర్ రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీచేశారు.రైట్ టు ఫోరం ఫర్ ఆర్టీఐ అనే సంస్థ అవినీతి రహిత సమాజం కోసం పాటుపడుతుందని,సమాచార హక్కుచట్టాన్ని ప్రజల్లో కి తీసుకెళ్లి లోకాయుక్త, మానవహక్కుల పై ప్రజలను చైతన్య పరచాలని,చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఈ సందర్బంగా సూచించారు.జిల్లా వ్యాప్తంగా,రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ ఎఫ్ ఆర్టీఐ విస్తరణకు కృషి చేయాలని బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరిముల్లా మాట్లాడుతూ అవినీతి రహిత సమాజం కోసం తనవంతు కష్టపడి పనిచేస్తానని,చట్టాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి సాయశక్తులా కృషి చేస్తామని ఎక్కడ అవినీతి, అక్రమాలు, అన్యాయాలు జరిగినా ప్రజల ప్రక్షాన నిలబడి వెన్నంటి వుండి న్యాయం కోసం పోరాటం చేస్తానని తెలిపారు. సమాచార హక్కు చట్టం ప్రజలకు బ్రహ్మాస్త్రం లాంటిదని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. నీతి నిజాయితీగా న్యాయ బద్ధంగా వ్యవహరిస్తానని, పేదలకు న్యాయం జరిగేలా చూస్తానని,రైట్ టు ఫోరం ఫర్ ఆర్టీఐ ని ప్రజల్లోకి తీసుకువెళ్తానని ఆయన అన్నారు.

# చల్లని కరుణ మాపై చూపు చెన్నకేశవ..!

**ఆలయంలో ఎమ్మెల్యే జూలకంటి ప్రత్యేక పూజలు**

**మాచర్ల ఏప్రిల్ 17 సూర్య న్యూస్ :** పల్నాడు ప్రజల ఆరాధ్య దైవం మాచర్ల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవ తిరునాళ్ల సందర్భంగా ఆలయం



కొలువుదీరిన స్వామి వార్లను స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాడి పంటలతో పల్నాడు సస్యశ్యా మలంగా తులతూగాలని స్వామి వారికి మొక్కుకున్నారు. అనం తరం స్వామి వారి దర్శనానికి అశేషంగా తరలివస్తున్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆలయ అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ అధికారులు ఉన్నారు.

## పోషణ పక్షంపై అవగాహన కల్పించిన
# ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల


**మణుగూరు ఏప్రిల్ 17 సూర్య న్యూస్:** మణుగూరు సెక్టార్ పరిధిలోని బాపనకుంట అంగన్వాడీ కేంద్రంలో గురువారం బాలింతలు, గర్భిణి స్త్రీలకు పోషణ పక్షంపై ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల అవగాహన కల్పించారు. ముందుగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు కలిసి గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమతాలు, చిన్నారులకు అన్నప్రాసన, పోషకాహార ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 8 నుండి 22 తేదీ వరకు జరిగే పోషణ పక్షం గురించి అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో బాలింతలు, గర్భిణి స్త్రీలకు పోషకాహారంపై అవగాహన కల్పించాలని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలి పారు. అందులో భాగంగా బాపనకుంట అంగన్వాడీ కేంద్రం లో సామూహికంగా గర్భిణీ స్త్రీలకు సీమంతలు, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు.





గర్భిణీ స్త్రీలు ముందస్తుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. గర్భిణీ దశ నుండి పుట్టిన బిడ్డకు (1000 రోజులు) 2 సంవత్సరాలు వచ్చే వరకు పోషక విలువలు ఉన్న అపరాలను ఆహారంగా అందించాలన్నారు. అపుడే పిల్లలు వయస్సు, ఎత్తుకు తగ్గ బరువు పెరుగుతారని సూచించారు. ఈ విధంగా ఉన్న చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. గర్భిణీ సమయంలో 12 గ్రాముల బ్లడ్ ఉండాలని, అపుడే నార్మల్ డెలివరీ జరుగుతుందని సిడిపిఓ సూచించారు. ఈ కార్యక్ర మంలో అంగన్వాడీ టీచర్లు పాపమ్మ, శ్యామల, సుజాత, రాణి, సుమలత, కళావతి, కస్తూరి, స్వాతి, లక్ష్మి కుమారి, ఆయాలు, బాలింతలు, గర్భిణి స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో తీరిన
# తాగు నీటి కష్టాలు



**జగ్గయ్యపేట ఏప్రిల్ 17 సూర్య న్యూస్ :** మండలంలోని జయంతిపురం గ్రామంలో హరిజనవాడ 7 వవార్డులో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నందున గ్రామ ప్రజలు శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించిన తాతయ్య పంచాయతీ అధికారులతో మాట్లాడి గ్రామంలోని ప్రజలకు తాగునీటి సమస్య ఉండకూడదని బోర్ వేసి, మోటర్ ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అధికారులు దాహార్తిని తీర్చేందుకు బోర్ ను ,మోటర్ ను ఏర్పాటు చేశారు.గురువారం ఎమ్మెల్యే చేతులు మీదుగా బోర్ ప్రారంభించారు.అడిగిన వెంటనే స్పందించి దాహార్తిని తీర్చిన ఎమ్మెల్యేకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బోగస్ సొసైటీ తో నడుపుతున్న సత్య కృప డిగ్రీ కాలేజ్ యాజమాన్యంపై
# క్రిమినల్ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలి

**ధర్మవరం ఏప్రిల్ 17 సూర్య న్యూస్ :** పట్టణంలోని స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ పత్రిక సమావేశంలో ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతలయ్య మాట్లాడుతూ పట్టణంలో




గత మూడు నాలుగు సంవత్సరాలుగా బోగస్ సొసైటీ తో సత్య కృప మహిళ డిగ్రీ కళాశాల ఇన్ని రోజులు కళాశాల నడిపారు. ఒక్కసారిగా యూనివర్సిటీ అధికారులు ప్రైవేట్ డిగ్రీ కళాశాల పైన ఎంక్వయిరీ నిర్వహించిన భాగంగా ధర్మవరం పట్టణం సత్య కృపా మహిళా డిగ్రీ కళాశాల బోగస్ సొసైటీని ఏర్పాటు చేసుకొని ఉన్నతాధికారులకు మోసం చేశారు. వీటి పైన యూనివర్సిటీ అధికారులు గతంలో ఉన్న ప్రిన్సిపల్ సెక్రెటరీ హేమచంద్ర రెడ్డి, ఇది నిజమైన బోగస్ సొసైటీ అని తేల్చి చెప్పడంతో యూనివర్సిటీ అధికారులు దిక్కుతోచలేని పరిస్థితిలో ఉన్నారు. ఇప్పటికే గత నాలుగు సంవత్సరాలుగా ఆ కళాశాల నుండి వందల మంది విద్యార్థులు బయటకు రావడం జరిగింది. ఆ కళాశాల చదువుతున్న విద్యార్థులు సర్టిఫికెట్లు అన్నీ కూడా రద్దుపరిస్తే విద్యార్థుల భవిష్యత్తు ఏమని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఎస్కే యూనివర్సిటీ అధికారులు, హైర్ ఎడ్యుకేషన్ కమిషనర్, అధికారులని బురిడీ కొట్టించి బోగస్ సొసైటీ తో కళాశాల నడుపుతున్న సత్యకృప మహిళా డిగ్రీ కళాశాల యాజమాన్యం పై ఇప్పటికైనా చర్యలు తీసుకొని వారిపై క్రిమినల్ కేసు నమోదు చెయ్యాలి లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాం అని హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమం లో నాయకులు మురళి తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లూరి చారిటబుల్ ట్రస్ట్ సేవలు
# చిరస్మరణీయం

**ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

**ఎన్టీఆర్ బ్యూరో ఏప్రిల్17 సూర్య న్యూస్ :** పట్టణంలో గవర్నమెంట్ డివిఆర్ ఏరియా హాస్పిటల్లో తాళ్లూరి చారిటబుల్ ట్రస్ట్ వారు మార్చి5 నుండి ఏప్రిల్ 17 వరకు, 40 రోజులపాటు రోగులకు మరియు స్థానిక ప్రజా నీకం కొరకు ఏర్పాటు చేసిన అల్పాహార విందు శిబిరాన్ని ఏర్పాటు చేశా రు. ఈ శిబిరాన్ని గురు వారం నందిగామ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్



తంగిరాల సౌమ్య సందర్శించి రోగులకు మరియు స్థానిక ప్రజానీకానికి అల్పాహార విందు వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని పెద్దవాళ్లు ఏనాడో చెప్పారు.దైవం మానవ రూపం అంటే ఇదేనేమో అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పది తాళ్లూరి చారిటబుల్ ట్రస్ట్ వారు ఇటువంటి మానవతా సేవా కార్యక్రమాలు నందిగామలో ఎన్నో చేపట్టారు. 40 రోజుల నుంచి నందిగామ గవర్నమెంట్ డివిఆర్ ఏరియా హాస్పిటల్ నందు రోగులకు మరియు స్థానిక ప్రజానీకానికి అల్పాహార వితరణ చేసిన వీరికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు గవర్నమెంట్ హాస్పిటల్ సిబ్బంది,రోగులు మరియు కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# చల్లి వేంద్రంలో మజ్జిగ పంపిణీ

**జగ్గయ్యపేట ఏప్రిల్ 17 సూర్య న్యూస్ :** శ్రీ వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో 33వ రోజు చలివేంద్రం సందర్భంగా పట్టణంలోని కీర్తిశేషులు మట్టపల్లి శాంత కుమారి జ్ఞాపకార్థం వారి



కుటుంబ సభ్యుల సహకారంతో గురువారం మజ్జిగ పంపిణీ చేశారు. బియ్యం కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు పేరూరి నరసింహారావు చేతుల మీదుగా మజ్జిగ పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ వాసవీ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు యన్నాకుల రాంబాబు జిల్లా ప్రోగ్రాం కన్వీనర్ పువ్వాడ పార్థసారథి, యన్నాకులశివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఏటా అన్నదానం అభినందనీయం..

**ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**

**మాచర్ల ఏప్రిల్ 17 సూర్య న్యూస్ :** పల్నాడు ప్రజల ఇలవేల్పు మాచర్ల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి తిరునాళ్ల మహోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ పల్నాడు బ్రహ్మనాయుడు కూరగాయ మార్కెట్ కమిటీ – మాచర్ల వారి ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం అభినందనీయమని స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కొనియాడారు. గురువారం స్థానిక కూరగాయ మార్కెట్ నందు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రత్యేక పూజలతో ప్రారంభించారు. అనంతరం తిరునాళ్ల మహోత్సవానికి దూర ప్రాంతాల నుంచి వస్తున్న భక్తులకు అన్నప్రసాదాలను వితరణ చేశారు. అన్నదాన కార్యక్రమానికి ముందుగా పార్క్ సెంటర్ లో ఉన్న పల్నాడు రాజ్యం మహామంత్రి స్వర్గీయ శ్రీ పల్నాటి బ్రహ్మనాయుడు గారి విగ్రహానికి బ్రహ్మారెడ్డి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులుగా విచ్చేసి ఎమ్మెల్యే జూలకంటి





తోపాటు తనయుడు గౌతమ్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి లను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## డా.నిర్మల పుట్టినరోజు శుభదినం...

# ఆకలి తీర్చే పుణ్య కార్యక్రమం

**రాయదుర్గం ఏప్రిల్ 17 సూర్య న్యూస్** రాయదుర్గం యువ నాయకులు కాలవ భారత్ గారి సతీమణి డా. నిర్మల పుట్టినరోజు సందర్భంగా అన్నదానం చేస్తున్న సేవా భారత్





ట్రస్ట్ %ఁ% ఆకలి బంధం సేవా సంస్థ రాయదుర్గం ప్రభుత్వ విప్ శాసనసభ్యులు గౌరవనీయులు కాలవ శ్రీనివాసులు గారి తనయుడు యువ నాయకులు కాలవ భారత్ సతీమణి డా.కాలవ నిర్మల పుట్టినరోజు సందర్భంగా సేవా భారత్ ట్రస్ట్ మరియు ఆకలి బంధం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం రాయదుర్గం పట్టణంలోనే అనాధలకు,అభాగ్యులకు ఆహారం పొట్లాలు అందించారు, అనంతరం కేక్ కట్ చేసి సత్కరిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారుఈ సందర్భంగా సంస్థ సభ్యులు మాట్లాడుతూ, డా.కాలవ నిర్మల మేడం పుట్టినరోజు సందర్భాన్ని ఆకలి కడుపులు నింపే ఓ గొప్ప పుణ్య కార్యక్రమంగా ఇంతటి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, అలాగే డా.నిర్మల మేడం ఆయురారోగ్యాలు,అష్టైశ్వర్యాలు,సుఖ సంతోషాలు ప్రతినిత్యం వారికీ ప్రసాదించాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో సేవా భారత్ ట్రస్ట్ అధ్యక్షులు జి.గంగాధర్,ఆకలి బంధం సంస్థ వ్యవస్థాపకులు రాయదుర్గం నాగయ్య,కుమార్, సురేష్,నాగరాజు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో...

# మరణించిన వ్యక్తి మా వాడే..

**మహానంది ఏప్రిల్ 17 సూర్య న్యూస్** గత నాలుగు రోజుల క్రితం మహానంది సమీపంలోని ఎన్టీఆర్ విగ్రహానికి ఎదురుగా ఉన్న అరటి పంట పొలాల్లో అనుమానాస్పద స్థితిలో మరణించిన వ్యక్తి మా కుటుంబ సభ్యుడే నని ఒప్పుకున్నట్లు విశ్వాసనీయ సమాచారం. మండలంలోని ఒక గ్రామానికి చెందిన వ్యక్తి ఆత్మహత్య/ హత్య చేసుకున్నాడు అనే కోణంలో ముమ్మరంగా పోలీసులు విచారణ చేపట్టిన నేపథ్యంలో మృతుని కుటుంబ సభ్యులు మా కుటుంబంలోని వ్యక్తి అని పోలీసుల ముందు ఒప్పుకున్నట్లు తెలుస్తుంది. దీనిపై పోలీసులు లోతుగా దర్యాప్తు ముమ్మరం చేసినట్లు సమాచారం. పూర్తి వివరాలు పోలీసుల విచారణలో వెల్లడి కావాల్సి ఉంది. మృతుడి వివరాలు ఎందుకు కుటుంబ సభ్యులు గోప్యంగా ఉంచారు అనే దానిపై కూడా విచారణ చేస్తున్నట్లు తెలుస్తుంది. పోలీసులకు కూడా తప్పుదారి పట్టించడానికి ప్రయత్నించారా అనే ప్రచారం జరుగుతున్నట్లు తెలిసింది.

## బీసీలకు నామినేటెడ్ పదవులు...

# 34 శాతం ఇవ్వాలి

**చింతలపూడి ఏప్రిల్ 17 సూర్య న్యూస్ :** నియోజకవర్గ నామినేటెడ్ పదవుల్లో 34 శాతం బీసీ లకి కల్పించాలని లింగపాలెం మండలం బీసీ సెల్ అధ్యక్షులు పిల్లల శ్రీనివాస్



యాదవ్ డిమాండ్ చేసేరు. చింతలపూడి మండలంలో వి కే యు%శ% ఫంక్షన్ హాల్ వద్ద బీసీ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ




తెలుగుదేశం అంటేనే బీసీ లు అని, బీసీలు అంటేనే తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా టీడీపీ పార్టీ కి అంకిత భావంతో పనిచేస్తున్నామని తెలిపారు. అదే విధంగా చింతలపూడి నియోజకవర్గం లో లక్ష మంది బీసీ ఓటింగ్ ఉందని, ఎస్సీ లు లక్ష ఓటింగ్ ఉందని,బీసీ లు ఎక్కువ ఉన్నారు కాబట్టి బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. నాలుగు మండలాల టీడీపీ అధ్యక్షుల పదవులు మూడు బీసీ లకు ఇవ్వాలని, టౌన్ పార్టీ ప్రెసిడెంట్ పదవి ఇవ్వాలని కోరారు. అదే విధంగా ఎఎంసీ చైర్మన్ పదవి బీసీ లకి కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమం లో దాసరి శ్యామ్ సుందర్ శేషు, సాయిల సత్యనారాయణ, కొప్పెర్ల నాగరాజు మరియు వెంకట్రావు, చెన్ను శ్రీనివాస్ యాదవ్,కొండబోయిన యువరాజు తాళం సోంబాబు,చింతపల్లి నాగు కొండ బోయిన సురేష్ చింతలపూడి నియోజకవర్గ నాలుగు మండలాల బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద

# సి.హెచ్.ఓ.లు నిరసన

**చిలమత్తూరు ఏప్రిల్ 17 సూర్య న్యూస్:** మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు విధులు నిర్వహిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు గురువారం నిరసన వ్యక్తం చేశారు.వైద్య



ఆరోగ్య శాఖ లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో సి.హెచ్.ఓ.లుగా పని చేస్తున్న గత 2 సంవత్సరాలుగా జీతభత్యాల విషయంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నామని, దీనికి సంబంధించి మా న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన నిరసన కార్యక్రమం లో భాగంగా ఈరోజు చిలమత్తూరు పీహెచ్ పరిధిలో శాంతియుత నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎన్ హెచ్. ఎం.ఉద్యోగులతో సమంగా 23% వేతన సవరణ జరగాలని, పని ఆధారిత ప్రోత్సాహకాలను సకాలంలో అందజేయాలని , ఈపీఎఫ్ ను పునరుద్ధరించాలని , నిర్దిష్టమైన జాబ్ చార్ట్ ను అందించాలని , హెచ్. ఆర్. ఇంక్రిమెంట్, ట్రాన్స్ఫర్ పాలసీలను అమలుపరచాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## నేడు గోదాగోకులం నందు 2వేల మందితో

# విష్ణు సహస్రనామ పారాయణం

**శ్రీమద్రామాయణ మహాయజ్ఞం పూర్ణాహుతి...శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామీజీ**

**కర్నూలు ఏప్రిల్ 17సూర్య న్యూస్ :** మహామహోపాధ్యాయ కవిశాబ్దిక కేసరి, ఉభయ వేదాంత పండితులు శాస్త్ర రత్నాకర, సత్సంప్రదాయ పరిరక్షణ సభ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శ్రీరంగం నల్లాన్ చక్రవర్తుల రఘునాథాచార్య స్వామి వారి శత జయంతి వేడుకల సందర్భంగా గత నాలుగు రోజులుగా కర్నూలు శివారులోని గోదాగోకులం నందు జరుగుతున్న శ్రీమద్రామాయణ మహా యజ్ఞం అత్యంత వైభవంగా జరుగుతున్నదని శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామీజీ అన్నారు. గోదాగోకులం నందు గురువారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ శ్రీ రఘునాథ ఆచార్యుల వారి విద్వత్తు అసామాన్యం. ఇరవై ఒక్క సంవత్సరాల వయస్సులో సమస్త వేద ధర్మశాస్త్రాల పాండిత్యాన్ని ఆపోసన పట్టి దేశంలోని పండితులందరికీ బహిరంగచర్చకు రమ్మని సవాలు విసిరిన ధీశాలి. మహా పండితులకు శ్రీ భాష్యాన్ని ముమ్మారు ప్రబోధించిన విద్వత్ శిరోమణి. శ్రీ విష్ణు సహస్రనామావళికి తెలుగులో 1200 పుటలతో విస్తృతమైన వ్యాఖ్యను సామాన్య మానవులకు సైతం అర్థమయ్యేలా రచించిన సాహితీ దిగ్గజం. 95 సంవత్సరాల వయస్సులో కూడా అసాధారణ జ్ఞాపక శక్తిని కలిగి సంస్కృత తెలుగు సాహిత్య ధార్మిక గ్రంథాలలోని అనేకమైన సందేహాలను తీర్చి, సనాతన ధార్మిక సంప్రదాయక జీవన విధానాల గురించి మార్గోపదేశం చేసిన మహానుభావులు. వారి శత జయంతి ఉత్సవాల సందర్భంగా గీత నాలుగు రోజులుగా నిర్వహించబడుతున్న శ్రీ రామాయణ మహా యజ్ఞ పూర్ణాహుతి వారి తిరు నక్షత్ర పవిత్ర తిథి సందర్భంగా




శుక్రవారం నిర్వహించబడుతోంది. రామాయణాన్ని విశ్వ శ్రేయః కావ్యంగా అభివర్ణించి అత్యంత ప్రచారం కల్పించిన వారి జయంతి సందర్భంగా శ్రీమద్రామాయణ మహాయజ్ఞం నిర్వహించటము, అందులో భాగంగా రామాయణాన్ని గురించినటువంటి విభిన్న అంశాల పైన ప్రవచకులచే ప్రసంగాలు ఇప్పించటము జరుగుతున్నది. చివరి రోజున శుక్రవారం నాడు దేశవ్యాప్తంగా వివిధ పీఠాధిపతులు, స్వామీజీలు, ముప్పది మందికి పైగా ఉభయ వేదాంత పండితులు పాల్గొని శ్రీ రఘునాథాచార్యుల వారి జయంతి ఉత్సవాలను నిర్వహించుకోవలసిన ఆవశ్యకతను, వారి విశిష్టతను వివరిస్తూ వారికి నివాళులర్పిస్తారు. ఇంతటి పరమ పవిత్రమైన కార్యక్రమంలో 2000 మందికి పైగా భక్తులచే విష్ణు సహస్రనామ పారాయణం కూడా నిర్వహించబడుతోంది. లోకకల్యాణకారకమైన ఈ కార్యక్రమంలో నగర వాసులంతా అత్యంత భక్తిశ్రద్ధలతో పాల్గొని గోదా రంగనాథ స్వామి కృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు. భక్తులందరికీ భోజనాలతో పాటు శ్రీ గోదా రంగనాయికి ప్రసాదాన్ని భక్తులందరికీ అందించనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రయాగ్రాజ్ నుండి రాఘవ ప్రపన్న జీయర్ స్వామీజీ, శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ బృందావన రామానుజ జీయర్ స్వామీజీ, శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శఠగోపముని రామానూజ జీయర్ స్వామీజీ, గోదాగోకులం వ్యవస్థాపక అధ్యక్షులు మారం నాగరాజు గుప్త, ట్రస్టీ పల్లెర్ల నాగరాజు, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, శ్రీమద్రామాయణ ప్రవచన యజ్ఞ సమన్వయకర్త డాక్టర్ తొగట సురేశ్ బాబు, గోదాపరివారం సభ్యులు పాలాది సుబ్రహ్మణ్యం, పెరుమాళ్ళ బాలసుధాకర్, వేముల జనార్దన్, ఇటిక్యాల పుల్లయ్య, భీమిశెట్టి ప్రకాశ్, లింగం రవి, సురేష్, తలుపుల శ్రీనాథ్, పాలాది వెంకట సుబ్రహ్మణ్యం, చిత్రాల వీరయ్య, వేముల పవన్ కుమార్, డాక్టర్ నాగనారాయణ రావుపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. గురువారం జరిగిన శ్రీమద్రామాయణం విశిష్ట తపై హిందీ అధ్యాపకులు యం. పార్వతి, తెలుగు ఉపాధ్యా యిని పసుపులేటి నీలిమ, అవధాని డాక్టర్ గంగుల నాగరా జు, యం గోపాలా చార్యులు, తదితరులు ప్రవచించారు.

## సబ్సిడీ రుణాలకు సిబిల్ స్కోర్ అడ్డంకి

# బ్యాంకుల తీరు పేదలపై భారం

**కార్పొరేషన్ రుణాలకు స్పష్టమైన మార్గదర్శకాలు అవసరం**

**కొత్తపేట ఏప్రిల్ 17 సూర్య న్యూస్:** కొత్తపేట నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బొక్కా ప్రసాద్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూప్రభుత్వం ఓసీ ,బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా అందిస్తున్న సబ్సిడీ రుణాలు పేద, మధ్యతరగతి నిరుద్యోగ యువతకు ఉపశమనం కలిగించే ఒక మార్గంగా మారాయి. కానీ, ఈ రుణాలను బ్యాంకులు సిబిల్ స్కోర్ నెపంతో తిరస్కరిస్తున్న పరిస్థితి,ఆర్థికంగా వెనుకబడిన వర్గాలను తీవ్రంగా నిరాశకు గురిచేస్తోంది.రుణానికి అర్హత ఉన్నవారు సైతం బ్యాంకుల వద్ద నిరాకరణకు గురవుతున్నారు. కొన్ని సందర్భాల్లో బ్యాంకు ఉద్యోగులు ఇన్సూరెన్స్ చెయ్యాలి అన్న నిబంధనతో




సదరు బ్యాంకు రుణాలు మంజూరైన వారిని ఇబ్బంది పెట్టడం ఈ ఇన్సూరెన్స్ విధానము ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరుగుచున్నదా లేక బ్యాంకు ఉద్యోగస్తుల ప్రయోజనాల కోసం చేస్తున్నారా అన్నది ప్రభుత్వం తెలియజేయాలి. బ్యాంకు ఉద్యోగుల వైఖరి హేళనగా ఉండడం, బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలపై వివక్షత చూపడం కూడా బాధాకరం. ఇది కేవలం ఆర్థిక అంశమే కాదు, సామాజిక న్యాయాన్ని దెబ్బతీసే విధంగా మారుతోంది. కొంత మంది కార్పొరేషన్ ఋణాలు అంటే భయపడే విధంగా మారింది.దేవుడు వరం ఇచ్చిన పూజారి వరం ఇవ్వలేదు అనే చందంగా మారింది. ఒకవైపు నిరుద్యోగం, మరోవైపు కుటుంబ ఆర్థిక కష్టాలను ఎదుర్కొంటున్న యువతకు కార్పొరేషన్ రుణాలు కొంతమేర ఉపశమనం కలిగించగలవు. కానీ బ్యాంకుల నిరాకరణలతో నిజంగా లబ్ధి పొందేవారు గణనీయంగా తక్కువగా ఉన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలు ఎప్పుడైతే గ్రౌండ్ లెవెల్లో అందుతాయో అప్పుడే ప్రజలకు నిజమైన ప్రయోజనం ఉంటుంది.గత వైసిపి ప్రభుత్వం బీసీ కార్పొరేషన్లు విభజించింది తప్ప ఏ కార్పొరేషన్ కి రూపాయి కేటాయించకుండా కార్పొరేషన్లకు అన్యాయం చేసింది. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా, కార్పొరేషన్లకు విడుదల అయిన నిధులు స్వల్పంగా ఉన్నప్పటికీ, ఉన్నవాటిని సమర్థంగా వినియోగించుకునే విధంగా బ్యాంకులకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వడం అత్యవసరం. ముఖ్యంగా సబ్సిడీ రుణాలకు సిబిల్ స్కోర్ మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

## వినూత్న ఫర్టిలైజర్ కంపెనీ వారి రైతుల

# అవగాహన సదస్సు

**సి.బెళగల్ ఏప్రిల్ 17 సూర్య న్యూస్** మండలం లోని పోలకల్ గ్రామంలో వినూత్న కంపెనీ వారు సేంద్రియ ఎరువులపై రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు.పంట సాగులో రసాయనిక ఎరువులు అధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం అవుతున్నాయి. రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి.మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి.పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయనీ




"వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె.కిరణ్ కుమార్ పేర్కొన్నాడు. కర్నూల్ జిల్లా %ఎ%.బెళగల్ మం డలంలోని కొండాపురం పల్దొడ్డి గ్రామాలలో ఆయన రైతు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు.సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు.వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ %జమీ%, జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్,గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ II, టర్బో II, KGF6, రోషిని, ఉజ్వల్ II, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృథ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (Z33%+S15%), అవనీ న్యూట్రిసోల్ (KMS-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు.వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి.సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అయిన %+వీ% శ్రీనివాస రెడ్డి,మరియు ASM లింగన్న, Fa నాగేష్,గిడ్డయ్య, కె.కిరణ్ కుమార్ మరియు గ్రామ పెద్దలు మరియు రైతులు పాల్గొన్నారు.

## ఆదివాసీ ప్రజలకు విద్య,వైద్యం,

# రవాణా సౌకర్యాలు అందించడమే లక్ష్యం

**: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**







**చర్ల ఏప్రిల్ 17 సూర్య న్యూస్:** మండలంలోని పూసుగు ప్ప గ్రామం నుండి ఛత్తీస్గఢ్ రాష్ట్ర సరిహద్దు వరకు నిర్మాణ పనులు పూర్తయిన 2 కిలోమీటర్ల బీటీ రోడ్డును గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ సందర్శిం చారు. చర్ల నుండి ద్విచక్ర వాహనాల ద్వారా పూసుగుప్ప వరకు పూర్తయిన మరియు నిర్మాణంలో ఉన్న కాజ్ వే లు,కల్వర్ట్ ల పనులను పరిశీలించారు.అనంతరం పూసుగుప్ప చేరుకొని అక్కడ నుండి ఇటీవల పూర్తయిన రెండు కిలోమీటర్ల బీటీ రోడ్డును సందర్శిం చారు.సుమారుగా మూడు కోట్ల రూపాయల వ్యయంతో పూసుగుప్ప నుండి చత్తీస్గఢ్ లోని రాంపురం మరియు భీమారం గ్రామాలలో నివసిం చే ఆదివాసి ప్రజలకు ఉపయోగ పడేలా ఈ రోడ్డును నిర్మించ డం జరిగిందని తెలిపా రు.నిషేధిత మావోయిస్టులు ఆదివాసి ప్రజలను అభివృద్ధికి దూరం చేయాలని చూస్తున్నా రని అన్నారు.ప్రభుత్వం తరఫున పోలీస్ శాఖ ద్వారా వారికి విద్య,వైద్యం,రవాణా వంటి కనీస సౌకర్యాలను అందించటమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు.అతి త్వరలోనే పూసుగుప్ప,చెన్నాపురం గ్రామాలలో దాదాపుగా పూర్తయిన మొబైల్ హాస్పిటల్లను ప్రారంభిం చనున్నామని అన్నా రు.అదేవిధంగా ఆదివాసీ ప్రజలకు ఉపయోగపడే ఏ అభివృద్ధి కార్యక్రమాన్నైనా ముందుండి పూర్తి చేయడానికి పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న పునరావాస పాలసీకి ఆకర్షితులై మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న వివిధ క్యాడర్లకు చెందిన చాలామంది ఇప్పటికే లొంగిపోయారని, మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న మిగిలిన నాయకులు సభ్యులు కూడా లొంగిపోయి ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,చర్ల సిఐ రాజు వర్మ,ఎస్ఐ నర్సిరెడ్డి మరియు సిబ్బంది పాల్గొ న్నారు.

సూర్య
శుక్రవారం 18 ఏప్రిల్, 2025

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు

# అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు

**రాయదుర్గం ఏప్రిల్ 17 సూర్య న్యూస్ :** స్థానిక లక్ష్మీ బజార్ రోడ్డు నందు గల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నందు మార్చ్ 2025 ఇంటర్మీడియట్ పరీక్షలు రాసి కళాశాల గ్రూప్ లో అత్యధిక మా ర్కులు సాధించిన విద్యార్థునులకు ఘనంగా సత్కరించడం జరిగింది, మరియు ఈరోజు ఉదయం రాయ దుర్గం ఎమ్మెల్యే శ్రీ కాలవ శ్రీనివాసులు కళాశాల టాపర్ గా నిలిచిన ఏ తస్లింకు 10,000 రూపాయలు ప్రైజ్ మనీ ప్రోత్సాహకాన్ని అందించడం మరియు ఇతర విద్యార్థులను ప్రోత్సా హకరమైన ఉపన్యాసంతో తన శుభాకాంక్షలు తెలియజేశారు అని కళాశాల ప్రధానాచార్యులు తెలియజేశా రు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రధా నాచార్యులు దండు విజయభాస్కర్ అధ్యక్షతన జరిగింది. అధ్యక్షులు మాట్లాడుతూ ఈ కళాశాలలో ఐపిఈ మార్చ్ 2025 ఫలితాలలో సత్తా చాటిన విద్యార్థి ప్రతిభారత్నాలను ఈరోజు సత్కరించుకోవడం ఎంతో ఆనందదాయకం అని కొనియాడారు. విద్యార్థులందరూ బాగా కష్టపడి చదివి భవిష్యత్తుకు బంగారబాట వేసుకొని ఉన్నత శిఖరానికి ఎదగాలని మీ తల్లితండ్రులకు మీ గురువులకు మంచి పేరు తీసుకొనిరావాలని కోరినారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతులయినటువంటి విద్యార్థులు మాట్లాడుతూ తమ విజయానికి కారణాలు చెబుతూ స్టడీ అవర్స్, యూనిట్ టెస్ట్ లు, గ్రాండ్ టెస్టులు,"100 రోజుల సంకల్ప" ప్రోగ్రాం లో భాగంగా మేం ఎంతో శ్రమ పడ్డాము మరియు అదే స్థాయిలో గురువులు , తల్లిదండ్రులు మమ్మల్ని ప్రోత్సహించారు అని భావోద్వేగానికి గురై మాట్లాడడం జరిగింది.కళాశాలప్రధానాచార్యులు డి విజయభాస్కర్ ప్రోత్సాహంతో మంచి ప్రణాళికతో అడుగులు ముందుకు వేశామని తెలియజేశారు.కళాశాల షైనింగ్ స్టార్స్ కు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మరియు ప్రధానాచార్యులు దండు విజయభాస్కర్ మరియు అధ్యాపక బృందం సన్మానం చేయడం జరిగింది.సన్మాన గ్రహీతల ప్రతిభా రత్నాలు

ద్వితీయ సంవత్సరం లో

1.ఏ తస్లీమ్ 970/1000, బైపిసి
2.కే నాగేశ్వరి 944/1000,బైపిసి
3.వి ప్రవల్లిక 938/1000,బైపిసి
4. పి సుహాన 930/1000, బైపిసి
5.ఎస్ జయశ్రీ 909/1000,బైపిసి
6. బినందిని879/1000,సీఈసీ
7. ఎం పుష్పాంజలి 872/1000, సీఈసీ.
8. ఎన్ కృష్ణవేణి, 861/1000 సీఈసీ.
9. బి పవిత్ర 821/1000 హెచ్ఈసి.





ప్రథమ సంవత్సరంలో

1. ఎస్ తాంజీలా, 418/440, బైపిసి
2. ఎం జాహ్నవి, 425/470, ఎంపీసీ
3. సి సంధ్య, 422/470, ఎంపీసీ
4. బి అర్చిత, 448/500, సీఈసీ
5. పి మేఘన, 441/500, సీఈసీ
6. పి షాహిన, 409/440, బైపీసీ
7. సి సౌమ్య, 403/440, బైపిసి
8. జి మంజుల, 429/500, హెచ్ఇ సి
9. పి సంజన, 413/440,ఎంపీసీ
10. హెచ్ సాదియా మిస్బా, 406/440, ఎంపీసీ పైన తెలిపినటువంటి విద్యార్థును లకు అభినందన తెలుపుతూ సన్మానం చేయడం జరిగింది. విద్యార్థునులు అధ్యాపక బృందానికి, ప్రధాన ఆచార్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో

# సమీక్ష సమావేశం

**డే బై డే మున్సిపల్ పనులపై రివ్యూ :ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ**

**మిర్యాలగూడ టౌన్ ఏప్రిల్ 16 సూర్య న్యూస్** మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయం నందు అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి,సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ పాల్గొన్నారు.మిర్యాలగూడ పట్టణంలోని పారిశుధ్యం, డ్రైనేజ్, వాటర్, ఎలక్ట్రికల్ సప్లయ్,స్ట్రీట్ లైట్స్ ఇతర కార్యక్రమాల గురించి చర్చించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలోని ప్రజలు రద్దీగా ఉండే ప్రధాన ప్రాంతాలైన డాక్టర్స్ కాలని, కూరగాయల మార్కెట్, బస్టాండ్,ఇతర ప్రదేశాలలో డ్రైనేజ్ గానీ,చెత్త గానీ లేకుండా శుభ్రంగా ఉంచాలని సూచించారు. పట్టణంలో స్ట్రీట్ లైట్స్ లేని ప్రతీ వార్డ్ లో అతి త్వరగా స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.పట్టణంలో దోమలు కూడా అధికంగా ఉన్నాయని ప్రజలు ఫిర్యాదు చేస్తున్నారు.కావున పట్టంలోని ప్రధాన కాలువ నీ జెసిబి లు పెట్టి పూర్తిగా శుభ్రం చేయాలని సూచించారు.నీటి సమస్యలు ఎక్కడ ఉన్నా తక్షణమే పరిష్కరించాలి అన్నారు. ప్రతిసారి మీటింగ్ లో చెప్పడం పోవడం అవుతుంది గాని పట్టణంలో ఎలాంటి మార్పు కనిపించట్లేదని పేర్కొన్నారు.అధికారులు,సిబ్బంది పనులలో నిర్లక్ష్యం చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.48 గంటలకు ఒకసారి డే బై డే మున్సిపల్ ఆఫీస్ లో రివ్యూ మీటింగ్ పెడతాము.రోజు మీరు చేసిన పనుల అప్డేట్స్ మాకు తెలియజేయాలి.మూడు నెలల్లో పట్టణంలో మార్పు కనిపించాలి ప్రజల్లోని ఎలాంటి ఫిర్యాదులు లేకుండా పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు,బి ఎల్ ఆర్ బ్రదర్స్,తదితరులు పాల్గొన్నారు.





# అభివృద్ధికి సాయం అందించండి

**ఎంపీ బైరెడ్డి శబరిని మర్యాదపూర్వకంగా కలిసిన గౌరు రామకృష్ణారెడ్డి**

**ఆళ్లగడ్డ ఏప్రిల్ 17 సూర్య న్యూస్** మండల పరిధిలో ని ఓబులంపల్లె గ్రామంలో అభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని కోరుతూ నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని ఆళ్లగడ్డ నియోజకవర్గం సీనియర్ టిడిపి నాయకులు ప్రవాస భారతీయులు గౌరవ్ రామకృష్ణారెడ్డి గురువారం కర్నూలులోని ఆమె నివాసంలో మర్యాదపూ ర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా గౌరవ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తమ గ్రామంలో ప్రత్యేక అభివృద్ధి కోసం ఎంపీ నిధులను మంజూరు చేయాలని ఎంపీ శబరిని కోరారు గౌరవ విజ్ఞప్తి పట్ల ఎంపీ బైరెడ్డి శబరి కూడా సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గౌరవ్ రామిరెడ్డి, ఓబులంపల్లి గ్రామానికి చెందిన పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్సు కు ఆమోదం తెలిపిన...

# ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు : ఎమ్మార్పీఎస్ నాయకులు

**సోమందేపల్లి ఏప్రిల్ 17సూర్య న్యూస్ :** మండల ఎమ్మార్పీఎస్,దండోరా ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలుపుతూ నిన్నటి దినం కూటమి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్సు కు రాష్ట్ర మంత్రి వర్గంలో ఆమోదం తెలిపిన సందర్భంగా గురువారం పెనుకొండ లో పెనుకొండ నియోజకవర్గ దండోరా నాయకులు పత్రిక సమావేశం ఏర్పాటు చేసుకొని కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసినారు.ఈ సందర్భంగా దండోరా నాయకులు సోమందేపల్లి , మాజీ సర్పంచ్ సూర్యనారాయణ,మాజీ ఎంపీటీసీ కిష్టప్ప , మాజీ ఎంపీపీ వెంకటేశులు,పెనుకొండ రామాంజినేయులు, రాము, బి.నరసింహులు, జనసేన నాగరాజుల ఆధ్వర్యంలో తదితరులు మాట్లాడుతూ 30 సం" ల ఎమ్మార్పీఎస్ ఉద్యమ కారుల లక్ష్యం నేడు కూటమి ప్రభుత్వం ద్వారా నెరవేరిందని,ఈ ఉద్యమంలో ఎన్నో వర్గాల వారు,రాజకీయ పార్టీలు ఎన్నో రకాలుగా మద్దతు తెలిపినారు.ఈ ఉద్యమాలలో ఎంతో మంది ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తమ ప్రాణాలను సైతం త్యాగం చేసినారు.అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి మొదటగా హామీ ఇచ్చింది చంద్రబాబు నాయుడు గారే,ఈ హామీని అమలు చేసింది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఈరోజు కూటమి ప్రభుత్వం ఆర్డినెన్సు ద్వారా 15% ఎస్సీ ల రిజర్వేషన్ ను జనాభా ప్రాతిపదికన రాష్ట్ర యూనిట్ గా తీసుకొని 3 వర్గాలుగ విభజించి ఏ వర్గానికి 1% రిజర్వేషన్,బి వర్గానికి 6.5% శాతం రిజర్వేషన్,సి వర్గానికి 7.5% రిజర్వేషన్ ను ఆర్డినెన్సు ద్వారా నిన్నటి దినం మంత్రి వర్గం ఆమోదం తెలపడం వెంటనే గవర్నర్ ఆమోదం తెలపడం,నేడు న్యాయ శాఖ దానికి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం అనేది మాకు చాలా సంతోషం,అలాగే 2026 సం" జనాభా లెక్కల ప్రకారం జిల్లా యూనిట్ గా వర్గీకరణ చేస్తాం అని తెలపడం శుభపరిణామ%శీ%, 30సం "ల ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని నడిపిన (మందకృష్ణ మాదిగ) మాదిగ జాతికి అభినవ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కీర్తించిన,మంద కృష్ణ మాదిగ కు కృతజ్ఞతలు తెలియజేసినారు. అలాగే ఎన్డీఏ కూటమి, భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి,గారికి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబుకు, అలాగే పెనుకొండ నియోజకవర్గ శాసనసభ్యురాలు బీసీ సంక్షేమ %ద%జౌళి శాఖ మంత్రి సవితమ్మకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు. పెనుకొండ నియోజకవర్గం ఎంఆర్పిఎస్ నాయకులు,సోమందేపల్లి మండలం ఎమ్మార్పీఎస్ నాయకులు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ దండోరా సీనియర్ నాయకులు సోమందేపల్లి మండలం మాజీ ఎంపీపీ నడింపల్లి వెంకటేశులు, మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, మాజీ ఎంపీటీసీ కిష్టప్ప,పెనుకొండ రామాంజినేయులు, మాగేచెరువు సర్పంచ్ బి.నరసింహులు, జనసేన నాయకులు రంగేపల్లి నాగరాజు,దండోరా రాము,పెనుకొండ యంగ్ ఇండియా వెంకటేశులు,శెట్టిపల్లి యం.నరసింహులు, కొనాపురం కొల్లప్ప, తదితరులు పాల్గొని కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



# దుమ్ము రేపుతున్న బైరెడ్డీస్ కంపెనీలు

**ప్రమాదాలకు కేంద్ర బిందువుగా మంగంపేట..!**

**రైల్వే కోడూరు ఏప్రిల్ 17సూర్య న్యూస్:** ఓబులవారిపల్లి మండలం మంగంపేట కడప చెన్నై ప్రధాన రహదారిపై మైనింగ్ యాక్టను అతిక్రమిస్తూ కాలం చెల్లిన లారీలతో కాలుష్యం తో పాటు డోర్లు లేకుండా పైన ఎటువంటి పై కప్పు లేకుండా లారీ యజమానులు బైరటీస్ ముడి ఖనిజాన్ని ఎగుమతులు చేస్తున్నారని రోడ్డుపైన ముగ్గు రాళ్లు దుమ్ముతో నిండుకుని మంగంపేట హైవే రోడ్డు పై వాహనాల రాకపోకలు కనిపించకుండా దుమ్మురేగి నిత్యం జరుగుతున్నాయని ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి గోవిందమ్మ కుంటలో ఉన్న ముగ్గురాయి ప్రైవేట్ రంగ సంస్థను తొలగించి ప్రభుత్వ స్థలాలను కాపాడి ప్రవేట్ కంపెనీలు వందనలు పాటించే విధంగా చర్యలు చేపట్టి రోడ్డుపైన నీళ్లు చెల్లిస్తూ దుమ్మురేగకుండా చేయాలని రోడ్డుపైన నిలచి ఉన్న మట్టి దిబ్బలను తొలగించే విధంగా చర్యలు చేపట్టి గోవిందమ్మ కుంట అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.






# పోలీస్ స్టేషన్ గేటుకు బేడీలు

**పల్నాడులో చిత్ర విచిత్రాలు**

**పల్నాడు ఏప్రిల్ 17 సూర్య న్యూస్ :** పల్నాడు పోలీసులు మరోసారి వార్తల్లో నిలిచారు. నిన్న హైదరాబాద్ లో అరెస్టు చేసిన ఓ వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తను స్టేషన్ కు తీసుకొచ్చిన ఆమెను చూసేందుకు వస్తున్న సదరు పార్టీ నాయకులను ఎలా అడ్డుకోవాలో పోలీసులకు తెలియక, దీంతో ఆమెకు వేయాల్సిన బేడీల్ని కాస్తా ఏకంగా పోలీసు స్టేషన్ గేట్లకే వేసారు. దీంతో ఈ వ్యవహారం పల్నాడులో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇంతకీ ఏం జరిగిందో ఓసారి చూద్దాం.. సోషల్ మీడియాలో వైసీపీ అధినేత జగన్ కు మద్దతుగా, టీడీపీ, ఇతర కూటమి పార్టీలకు వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్న వైసీపీ కార్యకర్త పాలేటి కృష్ణవేణిని పల్నాడు పోలీసులు బుధవారం నాడు హైదరాబాద్ లో అరెస్టు చేశారు. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మందకృష్ణ మాదిగ భేటీ సందర్భంగా చోటు చేసుకున్న ఓ ఘటనను ప్రస్తావిస్తూ ఆమె సోషల్ మీడియాలో పెట్టిన పోస్టు వివాదాస్పదం కావడంతో దీనిపై వచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా పాలేటి కృష్ణవేణిని అరెస్టు చేసిన పోలీసులు.. బుధవారం రాత్రి దాచేపల్లికి తీసుకొచ్చారు. ఆమెను ప్రాథమికంగా విచారించిన తర్వాత కోర్టులో ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఆలోపు పాలేటి కృష్ణవేణిని అరెస్టు చేసిన సమాచారంతో వైసీపీ నాయకులు దాచేపల్లి పోలీసు స్టేషన్ కు చేరుకున్నారు. అక్కడ ఆమెను కలిసేందుకు ప్రయత్నించారు. అయితే పోలీసులు మాత్రం ఆమెను కలిసేందుకు అనుమతి లేదని చెప్పేశారు. అయినా వారు వెళ్లేందుకు ప్రయత్నించడంతో ఏకంగా స్టేషన్ కు ఖైదీలకు వేసే బేడీలు వేసినట్లు తెలుస్తోంది. అయితే బాధితులు వచ్చిపోయే ప్రభుత్వ కార్యాలయమైన పోలీసు స్టేషన్ కు ఇలా బేడీలు వేయడం ఏంటనే చర్చ జరుగుతోంది.



# సమిష్టి కృషితో చక్కని ఫలితాలు

**కేజీబీవీ లో మెరిసిన విద్యార్థినులు**

**ఆళ్లగడ్డ ఏప్రిల్ 17 సూర్య న్యూస్:** కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) లో ఇంటర్మీడియట్ పరీక్షల్లో విద్యార్థినిలు అత్యుత్తమ ఫలితాలను సాధించారు 100% ఉత్తీర్ణతతో ఉన్న పాఠశాలలో ఒకటిగా కస్తూ రిబా పాఠశాల కూడా ఒకటిగా నిలిచింది ఆళ్లగడ్డ మండలంలోని పెద్ద కందుకూరు గ్రామంలో ఉన్న కస్తూరిబా గాంధీ గురుకుల విద్యాలయంలో ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో విద్యార్థినులు చక్కని ఫలితాలను సాధించారు ఉత్తీర్ణత సాధించారు కళాశాల ప్రిన్సిపల్ సుందర కవిత లెక్చలర్ల కృషి వల్ల కళాశాల విద్యార్థులు చక్కగా ప్రగతిని సాధించారు.ఇంటర్ ఫలితాల్లో కస్తూరిబా గాంధీ బాలికల ప్రభంజనం ఇంటర్మీడియట్ ఎంఈసి గ్రూపులో పరీక్షలు రాసిన ఎస్ నాగమణి అనే విద్యార్థినికి పరీక్ష ఫలితాల్లో 856 మార్కులు రావడం జరిగింది కళాశాల ఆవరణలో చక్కని వాతావరణంతో పాటు ప్రభుత్వ నిర్దేశిత మెనూపకారం చక్కని భోజనం విద్యార్థినులకు అత్యుత్తమ విద్యా బోధన వల్ల ఫలితాలలో కళాశాల టాప్ గా నిలిచింది ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సుందర కవిత మీడియాతో మాట్లాడుతూ ఇంటర్ పరీక్ష ఫలితాల్లో తమ విద్యార్థినిలు 83% ఉత్తీర్ణతను సాధించడం జరిగిందన్నారు కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల అయిన కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు విద్య బోధన విషయంలో ఎంతో ముందంజలో ఉండి విద్యార్థినిలకు చక్కని విద్యాబోధనలను అందించడం వల్లనే ఇది సాధ్యపడిందని కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు. విద్యార్థినిలకు ఎప్పటికప్పుడు చదువులో రాణించేలా తమ అధ్యాపక బృందం ప్రత్యేక కృషి చేస్తున్నారన్నారు అలాగే ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షల్లో తమ పాఠశాల విద్యార్థిని హరిత 394 మార్కులను సాధించినట్లు ప్రిన్సిపల్ సుందర కవిత వివరించారు.



# గెలుపు-ఓటమి సమానంగా స్వీకరించాలి

**: జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్**

**కాకినాడ బ్యూరో ఏప్రిల్ 17 సూర్య న్యూస్** గెలుపు-ఓటమి సమానంగా స్వీకరించాలని జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ అన్నారు. జేఎన్టీయూకేలో జరిగిన క్రీడా దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు పోటీ పరీక్షలలో పాల్గొనే వారి సంఖ్యను చూసి భయపడుతున్నారని కానీ ఉన్న ఉద్యోగాల్లో తనకు కావాల్సింది ఒకటేనని గుర్తు చేసుకుని పోటీ పరీక్షలకు సంసిద్ధం అయ్యి విజయం సాధించాలన్నారు. క్రీడలు పోటీ తత్వాన్ని పెంచుతుందని గెలుపోటములను సమానంగా స్వీకరించడం లాంటివి ద్వారా గ్రహించ గలుగుతామన్నారు. క్రీడల ద్వారా ఆరోగ్యం, ఉల్లాసం కలుగుతాయని ప్రతి ఒక్కరు ప్రతిరోజు కొంత సమయం క్రీడలకు కేటాయించాలన్నారు.ఈ కార్యక్రమంలో జేఎన్టీయూకే వైస్ ఛాన్సలర్ ప్రసాద్, ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్లు, అధ్యాపకులు, క్రీడాకారులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం క్రీడలలో విజయం సాధించిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది.







# పేద రోగులకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో భరోసా

**- ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

**కర్నూలు /నంద్యాల ఏప్రిల్ 17సూర్య న్యూస్ :** పేద రోగులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసా నిస్తుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.గురువారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కర్నూలు కార్యాలయంలో బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ భాదితులకు వెంటనే మంజూరు చేసి ధైర్యం అందిస్తూ, ఆర్థిక భరోసా ఇస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదములు తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక కష్టాలు ఉన్నా పేద రోగులను ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు ముందుంటున్నారని ఎంపీ శబరి అన్నారు. నంద్యాల నియోజకవర్గం గోస్పాడుకు చెందిన బాధితుడు గటిక రాంప్రసాద్ రెడ్డికి రూ. 2,15,300 లక్షలు,పాణ్యం నియోజకవర్గం లక్ష్మీపురంపేటకు చెందిన పి. సాయి ప్రియకు రూ. 56,273 వేలు, ఆళ్లగడ్డ కు చెందిన పి. చిన్న దస్తగిరికి రూ. 79,502 వేలు, బనగానపల్లెకు చెందిన కె. జయంతి కి రూ. 23,400 వేలు, కొత్తపల్లికి చెందిన గజ్జల వెంకట లక్ష్మి కి రూ. 50,431 వేలు, కానాలకు చెందిన ముక్కు తిరుపతిరెడ్డి కి రూ. 81,000 వేలు, బండి ఆత్మకూరు కు చెందిన పిట్టం వెంకట సుబ్బమ్మ కు రూ. 75,090 వేలు, నంద్యాల బొమ్మలసత్రం కు చెందిన సోమ జయమ్మ కు రూ. 25,227 వేలు, కర్నూలు వద్ద దొర్నిపాడుకు చెందిన జి. నాగేంద్ర కు రూ. 30,000 వేలు ఇలా మొత్తం రూ.6,36,223 లక్షల విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను భాధితులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అందజేశారు. తన లెటర్ ద్వారా పేద రోగులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నిధులు వెంటనే విడుదల చేసిన సీఎం చంద్రబాబు నాయుడుకు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రవేట్ స్కూల్ పై కటన చెర్యలు తీసుకోవాలి

**: ఏపీఎస్ఎఫ్ శ్రీ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి బండి శివ గౌడ్**

**ధర్మవరం ఏప్రిల్ 17 సూర్య న్యూస్** పట్టణం లో ఉన్నటువంటి ప్రైవేట్ హై స్కూల్ యశోద స్కూల్, కాకతీయ స్కూల్, జివానంద స్కూల్ 9వ తరగతి చదువుతున్నటువంటి




విద్యార్థిని విద్యార్థులకు పదో తరగతి పాఠాలను బోధిస్తున్నారు, అలాగే సగం పీజు కడితేనే పదో తరగతి చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇస్తామని తల్లిదండ్రులను వేధిస్తున్నారు అదేవిధంగా క్వాలిఫికేషన్ లేని టీచర్లతో పాఠాలను బోధిస్తున్నారు, అలాగే రెండవ శనివారం, ఆదివారము, తరగతులను నిర్వహిస్తున్నారు, గవర్నమెంట్ నియమ నిబంధనలను తుంగలో తొక్కుతూ ప్రైవేటు స్కూల్ వ్యవహరిస్తున్నాయి, ఎంఈఓ, కి ఎన్నోసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు, అలాగే బస్సుల పేర్లతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారు, కానీ ఒక్క బస్సులో కేవలం 40 సీట్లు మాత్రమే ఉన్నాయి కానీ 40 సీట్ల కంటే 60 మంది విద్యార్థులను బస్సుల్లో కూర్చోబెట్టి ప్రయాణం చేస్తున్నారు, అకామినేషన్ పూర్తికాకనే ముందస్తు అడ్మిషన్స్ చేస్తున్నారు తక్షణమే ప్రైవేటు స్కూల్లో పైన చర్యలు తీసుకోవాలని అంతేకాకుండా ప్రైవేటు హై స్కూల్ విద్యాసంస్థల్లో ర్యాంకుల కోసం విద్యార్థిని విద్యార్థులను ఆరోగ్యల గురించి శ్రద్ధ చూపకపోకుండా నిర్లక్ష్యంగా ప్రైవేటు హై స్కూల్లో వ్యవహరిస్తున్నాయి అంతేకాకుండా గవర్నమెంట్ నియమ నిబంధనలు తుంగలో తొక్కుతూ గవర్నమెంట్ రూల్స్ ఎటువంటి పాటించకుండా ఇష్టానుసారంగా ప్రైవేట్ హై స్కూల్ యాజమాన్యం వారు ప్రవర్తిస్తున్నారు ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్ ఎఫ్ పట్టణ నాయకులు భాస్కర్, ప్రశాంత్, వంశీ, రమేష్, చరణ్, రాము,నవీన్, ప్రసాద్, రవి, పవన్, రాజు. తదితరులు పాలొగొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు

# పాలు, బ్రెడ్, బిస్కెట్లు పంపిణీ

**శ్రీ సత్య సాయి సేవ సమితి-2, సుబ్బదాసు భజన మందిరం**

**ధర్మవరం ఏప్రిల్ 17 సూర్య న్యూస్** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని 200 మంది రోగులకు శ్రీ సత్య సాయి సేవ సమితి-2, పిఆర్టి వీధి సుబ్బదాసు భజన మందిరం



నిర్వాహకులు పాలు, బ్రెడ్లు ,బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టపర్తి బాబా ఆశీస్సులతో, దాతల సహాయ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం మాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. రోగులను ఆదుకోవుట, సేవ చేయటం లోనే నిజమైన సంతృప్తి ఉందని తెలిపారు. తదుపరి రోగులు సేవా సమితి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ మాధవి మాట్లాడుతూ శ్రీ సత్య సాయి సేవ సమితి-2 వారు చేస్తున్న ఇటువంటి సేవలు ఎందరికో స్ఫూర్తినిస్తాయని తెలిపారు. సమాజ సేవ చేతిలో ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

# రైతులకు వ్యవసాయ ఉపకరణాల పంపిణీ

**హొళగుంద ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయ కార్యాలయం నందు వ్యవసాయాధికారి ఆనంద్ లోకదళ్ రైతులకు వ్యవసాయ




ఉపకరణాలను పంపిణీ చేశారు. కార్యక్రమానికి కూటమి నాయకులు తెదేపా మండల కన్వీనర్ తిప్పయ్య ఆధ్వర్యంలో రైతులకు కూటమి నాయకులు ఎర్రి స్వామి, పంపాపతి ,సుభాన్, చిదానంద ,ప్రసాద్ ,దిడ్డి వెంకటేష్ ,తోక వెంకటేష్, మోయిన్ ,సాయిభేష్, వీరన్న గౌడ్,వరాల విరష్, తదితరులు బ్యాటరీ స్ప్రేయర్లు-3, పవర్ స్ప్రేయర్లు -12, రోటవేటర్లు, ట్రాక్టర్ సామాన్లు, పవర్ వీడర్లు,బూం స్ప్రేయర్లను ఆయా రైతులకు పంపిణీచేశారు. అనంతరం కూటమి నాయకులు మరియు వ్యవసాయ అధికారి ఆనందులోక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రైతులకు మంచి చేయడం కోసం ప్రభుత్వం అన్ని రకాలుగా అందుబాటులో ఉంటుందని, మరిన్ని వ్యవసాయ అవసరమైన ఉపకరణాలు కావాలంటే రైతులు మండల వ్యవసాయ కార్యాలయంలో ఆయా అధికారులను సంప్రదించాలని కోరారు. అంతేకాకుండా గ్రామాలలో సైతం ఉన్న రైతులు వ్యవసాయ ఉపకరణాలతో పాటు, వ్యవసాయంలో మరిన్ని మెలకువలను నేర్వడం కోసం స్థానిక రైతు సేవా కేంద్రాలకు వెళ్లి అక్కడ సలహాలు సూచనలను తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ విరుపాక్షి ,వీఏఏలు మణి శ్రీ,రమణ నాయక్,మణి శంకర్, పవన్ సాయి కృష్ణ రాజు నాయక్ ,ఎంపీఈవోలు నరసింహ ,ఉత్తర కుమార్, యూసఫ్ ,రాజేశ్వరి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 27న చలో వరంగల్ బీఆర్ఎస్

# రజతోత్సవ సభకు తరలిరండి

**- మాజీ మంత్రి సత్యవతి రాథోడ్**

**మహబూబాబాద్ ఏప్రిల్ 17 సూర్య న్యూస్:** బయ్యారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమవేశంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతు తమ



అభిమాన నాయకుడు కేసీఆర్ వస్తున్నాడని,కేసీఆర్ ని చూడడం కోసం,కేసీఆర్ మాట్లాడితే వినడం కోసం, ప్రజలు కోరుకున్న పాలన అందించి, స్వరాష్ట్రాన్ని తీసుకొచ్చి, పాలనలో రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నిలిపిన చరిత్ర కేసీఆర్ దని,వరంగల్ సభలో పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేయనున్నారని,రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అడ్రెస్ గల్లంతు కాబోతుందని,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మరిచి,అభివృద్ధి పై దృష్టి పెట్టకుండా ఈ ప్రభుత్వ తీరు మారాలని,సమస్యలపై దృష్టి పెట్టకుండా ప్రశ్నించిన ప్రజలకు సమాధానం చెప్పలేని స్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉందని , మహబూబాబాద్ జిల్లాలో ఉన్న బి ఆర్ ఎస్ నాయకులు సమిష్టిగా ముందుకు వెళుతూ కార్యకర్తల్లో నూతన ఉత్సహాన్ని నింపుతున్నారని మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల నుండి ప్రజలు తరలి వచ్చి ఈ నెల 27న ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను జయప్రదం చేయగలరని ప్రజలను మాజీ మంత్రి కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు మహబూబాబాద్ మాజీ జడ్పీ చైర్మన్ అంగోత్ బిందు, శ్రీకాంత్,శోభన్,శ్రీను,రాజేష్, బావ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇన్పుట్ సబ్సిడీతో పాటు పంటల భీమా కూడా అందివ్వాలి

**:ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి**

**పులివెందుల ఏప్రిల్ 17సూర్య న్యూస్** పులివెందుల నియోజకవర్గం లింగాల మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న అరటి పంటలను గురువారం కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పరిశీలించారు. ఇటీవల వీచిన ఈదురుగాలులు వడగళ్ల వానతో లింగాల మండల అరటి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని అన్నారు. గత నెలలోనూ ఈదురు గాలుల వల్ల ఉద్యాన రైతులకు నష్టం వాటిల్లిందని ఒక లింగాల మండలంలోనే 2150 సెక్టార్లలో ఉద్యాన రైతులకు నష్టం వాటిలినట్టు పేర్కొన్నారు. ఇటీవల జరిగిన పంట నష్టానికి సంబంధించి ప్రభుత్వం ఇన్పుట్ సబ్సిడీ ఇస్తామని తెలిపిందని ఒక ఎకరా సాగుకు లక్షన్నర నుంచి రెండు లక్షల వరకు ఖర్చవుతుందని కానీ ప్రభుత్వం మాత్రం నామమాత్రంగా హెక్టార్కు 35 వేలు ఇస్తామని చెబుతున్నదని అన్నారు. ఇంతవరకు రైతుల ఖాతాలకు ఆ డబ్బులు జమ



కూడా చేయలేదని తెలిపారు. రైతుకు నష్టం వాటిల్లితే ప్రభుత్వం మాత్రం గాలి తీవ్రతను పరిగణలోకి తీసుకొని హెక్టర్కు 35 వేల రూపాయల ఇన్పుట్ సబ్సిడీ ఇస్తామంటున్నదని అది దెబ్బతిన్న పంటలను తొలగించడానికి కూడా సరిపోదని అన్నారు. లింగాల మండలంలో ఎక్కడ కూడా వెదర్ స్టేషన్లు పనిచేయడం లేదని అలాంటప్పుడు గాలి తీవ్రతను ప్రామాణికంగా తీసుకొని ఇన్పుట్ సబ్సిడీ మాత్రమే ఎలా ఇస్తారని మండిపడ్డారు. లింగాల మండలంలోనే 32 కోట్ల మేర భారీ నష్టం వాటిల్లిందని ఇంత పెద్ద ఎత్తున రైతులకు నష్టం వాటిల్లితే ఇన్పుట్ సబ్సిడీ ఒక్కటే ఇవ్వడం సరికాదని తప్పకుండా ఇన్పుట్ సబ్సిడీతో పాటు పంటల భీమాను కూడా ఇచ్చి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# బిఎస్ఎన్ఎల్ టవర్ల నిర్మాణం కోసం స్థల పరిశీలన

**సీతారామపురం ఏప్రిల్ 17 సూర్య న్యూస్** కేంద్ర ప్రభుత్వ రంగానికి చెందిన బిఎస్ఎన్ఎల్ సంకేతాలకు సంబంధించి నూతనంగా ఏర్పాటు చేయబోయే నాలుగు సెల్




టవర్ల నిర్మాణానికి మండలంలోని చింతోడు, జయపురం, గుండుపల్లి, దేవమ్మచెరువు గ్రామాలలో బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్లను ఏర్పాటు చేయడానికి తహసిల్దార్ జి. కృష్ణారెడ్డి, మండల టిడిపి కన్వీనర్ కప్ప ప్రభాకర్ రాజు, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి సింగాల నాగేష్ యాదవ్, బిఎస్ఎన్ఎల్ ప్రతినిధులు స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతారామపురం మండలంలో నూతనంగా మరో నాలుగు సెల్ టవర్ల ఏర్పాటు కోసం గతంలో స్థల సేకరణ కోసం పర్యటించామని అందులో భాగంగా గతంలో పర్యటించిన ప్రదేశాలలో గురువారం నాలుగు చోట్ల సెల్ టవర్లను ఏర్పాటు చేయడానికి మరోసారి స్థల పరిశీలన చేశామన్నారు. త్వరలో ప్రతిపాదనలను ఉన్నతాధికారులకు పంపి సెల్ టవర్ల నిర్మాణానికి చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ భాగ్యమ్మ, ఆర్ ఐ శ్రీనివాసులు, విలేజ్ సర్వేయర్ ప్రశాంత్ తదితరులున్నారు.

## జిల్లా ప్రథమ స్థానం సాధించిన ఇంటర్ విద్యార్థినిని

# సత్కరించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ / పిఠాపురం బ్యూరో ఏప్రిల్ 17 సూర్య న్యూస్** పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎంపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని జ్యోతుల



సాయి జ్యోతిని, జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో 983 మార్కులు సాధించి కాకినాడ జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మొదటి స్థానం సాధించిన సందర్భంగా గురువారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సాయి జ్యోతిని సత్కరించి రూ.పదివేల చెక్కును అందజేశారు. ఇదే పట్టుదలతో ఉన్నత చదువులు అభ్యసించి మంచి స్థానానికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా సాయి జ్యోతికి సూచించారు. సాయి జ్యోతి చదువుకోవడానికి చక్కటి ప్రోత్సాహన్ని అందించిన తల్లిదండ్రులను జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ను జిల్లా కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో గొల్లప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నితిపూడి గోవిందు, తల్లిదండ్రులు సత్తిబాబు, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## క్వాజ్ అక్రమ మైనింగ్ సూత్రధారి

# వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

**అక్రమ మైనింగ్‌పై శిరీష హాట్ కామెంట్స్**

**ఎంపీ వేమిరెడ్డి ఆధ్వర్యంలో మైనింగ్ మాఫియా**

**ఈ అక్రమాలను వైసీపీ ఆధ్వర్యంలో అడ్డుకుంటాం**

**అక్రమాలను ప్రశ్నించినందుకు వేమిరెడ్డి కీలక అనుచరుడు నన్ను బెదిరిస్తున్నాడు**

**అధికారం శాశ్వతం కాదని గుర్తుపెట్టుకోవాలి**

**నెల్లూరు ఏప్రిల్ 17 సూర్య న్యూస్** క్వజ్ అక్రమ మైనింగ్ కు ప్రధాన సూత్రధారి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అని రాష్ట్ర సంగీత అకాడమీ చైర్మన్ పొట్టేళ్ల శిరీష అన్నారు



గురువారం నెల్లూరులోని ప్రెస్ క్లబ్ నందు పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ నెల్లూరు జిల్లా గూడూరు నియోజకవర్గ పరిధిలో ఉన్న సైదాపురంలో అక్రమ మైనింగ్ చేసే విషయం అందరికీ తెలిసిందే అని గత పది నెలలుగా నెల్లూరు జిల్లాకు సంబంధించి కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత అక్రమ మైనింగ్ నడుపుతున్న బడా బాబులను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పెంచి పోషిస్తున్నారు అన్నారు ఆయన ఆధ్వర్యంలో ఎన్నో అక్రమాలు జరుగుతున్నాయని ప్రశ్నిస్తే ఎంపీ వేంరెడ్డి ప్రభాకర్ రెడ్డి అనుచరులు బెదిరింపులకు పాల్పడడం జరిగిందని చెప్పారు.ఇన్ని ఘోరాలు జరుగుతున్న అడిగేవాళ్లు లేకపోయారు ఇది ఏమి కర్మ అని ప్రశ్నించారు. మైనింగ్లు చేస్తున్నారని అడిగిన తమపై వేమిరెడ్డి అనుచరులు రెచ్చిపోతున్నారన్నారు.. అప్పటి అధికారులు నేడు ఈ ప్రభుత్వంలో పని చేస్తున్నారని అప్పుడు అక్రమం కాదని పర్మిషన్ ఇచ్చేరని నేడు సక్రమం ఎలా అయిందని ప్రశ్నించారు. పదవులు శాశ్వతం కాదు ప్రభుత్వాలు శాశ్వతం కాదు ఐదేళ్ల తర్వాత ప్రభుత్వం మారొచ్చు కచ్చితంగా అక్రమాలు చేసే వారికి తగిన గుణపాఠం చెప్తామన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా

# మున్సిపల్ ఆఫీస్ వద్ద ధర్నా

**ధర్మవరం ఏప్రిల్ 17 సూర్య న్యూస్** ధర్మవరం పట్టణంలో సిఐటియు కన్వీనర్ టి.అయుబ్ ఖాన్ మాట్లాడుతూ కార్మికులకు ఎన్నికల సందర్భంగా కాంట్రాక్ట్ ఔర్సోర్సింగ్ పద్ధతిని రద్దుచేసి




కార్మికులను రెగ్యులరైజ్ చేస్తామని. కనీస వేతనం అమలు చేస్తామని. ఎన్నికల సందర్భంగా ఎన్డీఏ ప్రభుత్వం హామీఇవ్వడం జరిగిందని కానీ ఎన్నికల తర్వాత కార్మికులకున్న ఆప్కాస్ పద్ధతిని రద్దుచేసి కాంట్రాక్టు పద్ధతిని అమలు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అటువంటి ప్రయత్నాలు వెంటనే విరమించుకోవాలని కార్మికులకు నష్టం జరిగే విధానాలు తీసుకొని వస్తే సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామని. చనిపోయిన కార్మిక కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగంఇవ్వాలని దాదాపు మూడు సంవత్సరాలుగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్న అధికారులు అందుకు సంబంధించిన చర్యలు చేపట్టడం లేదని. చనిపోయిన కార్మిక కుటుంబాలు ఏటువంటి ఉపాధిలేక ఇబ్బందులకు గురి అవుతున్నారని అటువంటివారి కుటుంబాల్లోని ఒకరికి ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని అదేవిధంగా ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 36ను అమలు చేయాలని వేతనాలు పెంచాలని కోవిడ్ సందర్భంగా తీసుకున్న అడిషనల్ వర్కర్స్ కు ఆప్కాస్ కార్మికులతో పాటు వేతనాలు మంజూరు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా కార్మికులకు అందరికి సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని ఆప్కాస్ విధానాన్ని రద్దుచేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి కార్మికులను అందరినీ రెగ్యులర్ చేయాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరిగినది. అదేవిధంగా ఫర్మనేంట్ కార్మికులకు ఉన్నటువంటి పలురకాల సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కారం చేయాలని వారు ఈ సందర్భంగా కమిషనర్ కి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కార్మికులు పారిశుద్ధ్య కార్మికులు కమిటీ నాయకులు కోవిడ్ కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమంలో పాల్గొని ఈకార్యక్రమం విజయవంతం చేయడం జరిగినది.

# హజ్ యాత్రికులకు వసతుల కల్పన

**వ్యాక్సినేషన్ ప్రారంభించిన మంత్రి ఫరూక్**

**నంద్యాల ఏప్రిల్ 17 సూర్య న్యూస్** ఏపీ నుంచి హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులు అందరికి ఎంబార్కేషన్ కేంద్రాల వద్ద రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రత్యేక వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. గురువారం నంద్యాలలోని నేషనల్ పీజీ కళాశాలలో జిల్లా హజ్ కమిటీ అధ్యక్షుడు, నేషనల్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎస్. ఇంతియాజ్ అహ్మద్ అధ్యక్షతన హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్ కార్యక్రమం జరిగింది. వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుత ఏడాది రాష్ట్రం నుంచి హజ్ యాత్రకు1630 మంది యాత్రికులు వెళ్తున్నారని పేర్కొన్నారు. హైదరాబాద్, బెంగళూరు ఎంబార్కేషన్ సెంటర్ల నుంచి వివిధ దశల్లో హజ్ కు బయలుదేరడం జరుగుతుందని అన్నారు.ఎంబార్కేషన్ కేంద్రాల వద్ద యాత్రికులకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని వసతులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హజ్ యాత్రకు వెళ్లే ప్రయాణికులకు సలహాలు,సూచనలు పూర్తిస్థాయిలో అందిస్తూ పవిత్ర హజ్‌యాత్ర దిగ్విజయంగా జరిగేలా నంద్యాల జిల్లా హజ్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ ఇంతియాజ్ అహ్మద్ చేస్తున్న సేవలు అభినందనీయమని మంత్రి ఫరూక్







పేర్కొన్నారు. మొదటి దఫా లో హజ్ కి వెళ్లే ప్రయాణికులకు వ్యాక్సినేషన్ ను మంత్రి ఫరూక్ ప్రారంభించారు. అనంతరం హజ్ యాత్రకు ఉపయోగపడే విధంగా ప్రత్యేకంగా తయారు చేసిన బ్యాగ్ లను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు.

**ఉర్దూ భాష ప్రాముఖ్యతపై పోస్టర్ విడుదల:-** ఆంధ్రప్రదేశ్ ఉర్దూ అకాడమి ఆధ్వర్యంలో ఉర్దూ భాషాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఉర్దూ భాష ప్రాముఖ్యత పై రూపొందించిన వాల్ పోస్టర్లను రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఉర్దూ భాష మన దేశ భాష అని, గంగ జమున తేహజీబ్ కు (హిందూ, ఇస్లామిక్ సంస్కృతిక సమ్మేళనానికి) ఉర్దూ భాష ఒక అత్యున్నత ప్రతీక అని అన్నారు. ఉర్దూ భాష ఒక ప్రాంతం, ఒక వర్గం, ఒక మతానికి చెందినది కాదని, ఇది మన అందరి భాష అని పేర్కొన్నారు. మనందరం ఉర్దూ భాషను నేర్చుకోవడం, మాట్లాడడం నేర్చుకొని అందులోని మాధుర్యాన్ని చవిచూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ డైరెక్టర్ షేక్ మహమ్మద్ గౌస్ పీర్, నేషనల్ కళాశాలల ఏవో రఫీ అహ్మద్,హాఫీజ్ అమ్జద్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# సచివాలయంలో వైద్య సేవలు

**సమస్యల పరిష్కారం కోసం వచ్చి వెనుదిరిగిన గ్రామస్తులు**

**ఒకటవ సచివాలయంలో వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది**

**రుద్రవరం ఏప్రిల్ 17 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని ఒకటవ సచివాలయంలో గురువారం నంద్యాల పట్టణానికి చెందిన ఓ ప్రైవేట్ కార్పొరేట్ వైద్య శాల సిబ్బంది ఉచిత



వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసింది. ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా నిర్మించిన సచివాలయాలంలో కార్పొరేట్ వైద్య సంస్థ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడంతో సచివాలయం వద్దకు సమస్యల పరిష్కారానికి వచ్చిన గ్రామస్తులు దిక్కుతోచక వెనుదిరిగి పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సమస్యల పరిష్కారం కోసం సచివాలయాల వద్దకు వచ్చే గ్రామస్తులకు ఇబ్బందులు లేకుండా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

## బ్రహ్మోండ నాయకుని రథోత్సవానికి

# బ్రహ్మాన్న పూజలు..!

**నయనానందకరంగా చెన్నయ్య స్వామి వైభవం..!**

**అశేషంగా తరలివచ్చిన భక్తకోటి..జై చెన్నకేశవ అంటూ జయ జయ ధ్వానాలు**





**మాచర్ల ఏప్రిల్ 17 సూర్య న్యూస్ :** కలియుగ బ్రహ్మోండనాయకు డు మాచర్ల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి దివ్య రథోత్సవం గురువారం మాడవీధుల్లో నయనానందకరంగా సాగింది. రథశాల ముందు శ్రీదేవి, భూదేవి సమేతంగా రథంపై ఆశీనులైన శ్రీ చెన్నకేశవ స్వామి వారికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మోనందరెడ్డి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుమ్మడికాయతో దిష్టి తీసి, రథాన్ని మాడవీధుల్లోకి స్వాగతించారు. ఈ సందర్భంగా రథోత్సవాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శతాబ్దాలుగా జరుగుతున్న స్వామివారి రథోత్సవ కార్యక్రమానికి తండోపతండాలుగా భక్తులు తరలి వస్తుంటారని.., వారందరికీ స్వామి వారి దివ్య దర్శనం జరిగేలా.., రథంపై ఉన్న సిబ్బంది సహకరించాలని సూచించారు. రథం పై స్వామి వారి కైంకర్యాలు చేసే సిబ్బంది మాత్రమే ఉండాలని, తాను కూడా అందుకే రథంపై ఎక్కడం లేదన్నారు. అనంతరం ఎమ్మెల్యే జూలకంటి, ఆయన సతీమణి శోభారాణి, తనయుడు గౌతమ్ రెడ్డి, జూలకంటి అక్కిరెడ్డి స్వామివారి రథం గొలుసులను పట్టుకొని, జై చెన్నకేశవ అంటూ మాడవీధుల్లోకి స్వామివారిని తోడ్కొని వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెవెన్యూ అంశాలపై తాసీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించండి


**ప్రభుత్వ భూములకు సంబంధించి రిజిస్టర్లు తప్పనిసరిగా నిర్వహించండి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల ఏప్రిల్ 17 సూర్య న్యూస్ :** రెవెన్యూ అంశాలపై తాసీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు మెరుగైన రీతిలో సర్వీసులు ఇచ్చేందుకు సానుకూల దృక్పథంతో వ్యవరించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని



పిజిఆర్ఎస్ హాలులో రెవెన్యూ, రీసర్వే అంశాలపై రెవెన్యూ సిబ్బందికి జిల్లా కలెక్టర్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఇంచార్జి జా యింట్ కలెక్టర్ రామునాయక్, నంద్యాల



ఆర్డీఓ విశ్వనాథ్, ఆత్మకూరు ఆర్డీఓ అరుణజ్యోతి, డోన్ ఆర్డీఓ నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఫ్రీ హోల్డ్ భూములు, రీ సర్వే, 22ఏ, జాతీయ రహదారుల భూ సేకరణ తదితర రెవెన్యూకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి మెరుగైన రీతిలో సర్వీసులు ఇచ్చేందుకు సానుకూల దృక్పథంతో వ్యవరించాలని తాసిల్దార్లను ఆదేశించారు. రెవెన్యూ అంశాలపై రెవెన్యూ సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలన్నారు. ఇటీవల కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రెండు రోజుల పాటు రోజుకు 11 గంటల చొప్పున అభివృద్ధిపై సమీక్ష చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలు ఏంటి ? వాటిని మండల స్థాయిలో ఏవిధంగా అమలు అవుతున్నాయో అనే అంశాలపై సమీక్ష నిర్వహిస్తున్నారని... ఈ మేరకు రెవెన్యూ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి క్షేత్రస్థాయిలో మెరుగైన రీతిలో సర్వీసులు అందించాలన్నారు. జిల్లాలో వివిధ పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వ భూములు గుర్తించడంలో రెవెన్యూ అధికారులు తాత్సారం చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. నంద్యాల జిల్లాలో సుమారు 5 లక్షల ఎకరాల ప్రభుత్వ భూములు వున్నాయని... ఇందుకు తహశీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించి భూముల విస్తీర్ణం, సంబంధిత భూములు ఏ సర్వే నెంబరులో వుందో తెలుసుకోవడానికి ఇన్వెంటర్ రిజిస్టర్లు నిర్వహించాలని తాసిల్దార్లను ఆదేశించారు.గుజరాత్ రాష్ట్రంలో ఒక్క సెంటు ప్రభుత్వ భూమి ఉన్న కూడా వారు గుర్తించి ఆన్లైన్ లో నమోదు చేయడం వల్ల ఎక్కువ శాతం పరిశ్రమల ఏర్పాటుకు అవకాశం ఉందన్నారు. రెవెన్యూ అంశాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. జిల్లాలో విఆర్ఓ నుండి కలెక్టర్ స్థాయి వరకు భూ సమస్యలు ఏంటి ? వాటి పరిష్కారం సూచిస్తూ 15 రోజుల్లో నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించడం జరిగిందన్నారు. అయితే రెవెన్యూ మంత్రి విజ్ఞప్తి మేరకు ఏప్రిల్ 30వ తేదిలోపు నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసారన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే పిజిఆర్ఎస్ కు 90 శాతం రెవెన్యూ అంశాల పరిష్కారం కోసం రావడం జరుగుతుందన్నారు. ఆర్డీఓలు, తహశీల్దార్లు పరిష్కారం చేసే అంశాలు కూడా జిల్లా కేంద్రానికి రావడం ఏంటి అని ? ప్రశ్నించారు. కేవలం సుమోటో కేసులు మాత్రమే పరిష్కరించేలా చూడాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం జిఓ.ఎం.ఎస్.నెం.30 ప్రకారం 150 చదరపు అడుగుల వరకు ఆక్రమణలకు గురైన భూములు నియమ నిబంధనల మేరకు ఉచితంగా క్రమబద్ధీకరణ కొరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం ఇచ్చే అవకాశాన్ని ప్రజలకు చేరువ చేయాలన్నారు. ప్రైవేటు భూములను 22(ఎ) కింద మార్పులు చేస్తే సంబంధిత తాసిల్దార్ లపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. అదే విధంగా వెబ్ ల్యాండ్ లో ఒకరి పేరుకు బదులు ఇంకొకరి పేరు మీద అనుచితంగా మార్పులు, చేర్పులు చేస్తే కూడ సంభవిత అధికారులపై చర్యలు తప్పవన్నారు. అనంతరం ల్యాండ్ అలినేషన్, ప్రైవేటు భూమిని 22(ఎ)లో చేర్చడం, ల్యాండ్ రెగ్యులరైజేషన్, అసైన్మెంట్ భూములు, ఆర్ఓఆర్-వెబ్ ల్యాండ్ తదితర రెవెన్యూ సమస్యల పరిష్కారంపై కలెక్టర్ సంపూర్ణ అవగాహన కల్పించారు.

# ప్ల కార్డులతో నిరసన ప్రదర్శన

**రాయదుర్గం ఏప్రిల్ 17 సూర్య న్యూస్ :** రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాయదుర్గం డిపో అధ్యక్ష కార్యదర్శులు, జిలాన్,హెచ్.తిప్పే స్వామి ఆధ్వర్యంలో రాయదుర్గం డిపో గేట్ వద్ద ఉదయం 11 గంటలకు ప్ల కార్డులను చేతుల్లో పట్టుకొని మా యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర అసిస్టెంట్ సెక్రటరీ ఎస్. నాగరాజు మాట్లాడుతూ మొదటి విడతగా ఈనెల 2, 3 తేదీలలో ఎర్రబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన కార్యక్రమాలు, రెండవ విడతగా ఈనెల 10 ,11 తేదీలలో భారీ ఎత్తున గేట్ ధర్నాలు, మూడవ విడతగా డిమాండ్లతో కూడిన ప్ల కార్డుల ప్రదర్శన ద్వారా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించిన ప్పటికీ, సమస్యలను పరిష్కరించడంలో ఎలాంటి చొరవ చూపకుండా పరిష్కరించకుండా నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శించడం మానుకోవాలని విజ్ఞప్తి చేసి ఉన్నారు. పై అధికారులు ఇప్పటికైనా స్పందించి రాష్ట్ర కమిటీతో చర్చలు జరిపి క్రింది సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగింది. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించినారు.

**ప్రధాన డిమాండ్లు:-** 1/2019 ఉద్యోగ భద్రతా సర్క్యులర్ ను అమలు చేయాలి.ఉద్యోగులకు డబుల్ డ్యూటీ అమౌంట్ పెంచాలి.ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంస్థ ద్వారా వేతనాలు చెల్లించాలి.ఉద్యోగులపై విధించే అక్రమ సస్పెన్స్,రిమూవల్స్ ఆపాలి.పారదర్శకమైన ట్రాన్స్ఫర్ పాలసీని అమలు చేయాలి.4 సంవత్సరాలుగా ఆగిపోయిన అన్నీ క్యాటగిరీల్లో ప్రమోషన్లు ఇవ్వాలి.మహిళా ఉద్యోగులకు పిల్లల సంరక్షణ సెలవులు




ఇవ్వాలి.ఆన్ కాల్ డ్రైవర్లకు వేతనాలు పెంచాలి.ఉద్యోగులకు అనారోగ్య సెలవులకు పూర్తి జీవితం ఇవ్వాలి.ఈ హెచ్ స్ స్థానంలో పాత వైద్య విధానాన్ని పునరుద్ధరించాలి. ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీ ప్రభుత్వం ద్వారా కొనాలి ఆర్టీసీ లో ఉన్న విధంగానే క్యాడర్ స్ట్రంత్ ను అమలు చేయాలి. గ్యారేజ్ సిబ్బంది దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలి.నైట్ అవుట్ అలవెన్స్ 150 నుండి 400 కు పెంచాలి.రిటైర్డు ఉద్యోగుల దంపతులకు సూపర్ లగ్జరీ బస్సుల్లో ప్రయాణాలను అనుమతించాలి.ఆఫీసు సిబ్బంది దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలి.ఉద్యోగులకు అవసరాన్ని బట్టి ఈఓల్ మంజూరు చేయాలి.ఈ కార్యక్రమంలో రీజనల్ వైస్ ప్రెసిడెంట్ ఎన్ దామోదర్, రీజినల్ జాయింట్ సెక్రెటరీ ఏ సుబ్బరాయుదు, గ్యారేజ్ అధ్యక్ష కార్యదర్శులు దూద్ పీర, సతీష్ కుమార్, సిసిఎస్ డెలిగేట్ఈ నాగరాజు, ట్రెజరర్ కే యోగి, ప్రచార కార్యదర్శి జి నఫీజ్, అసిస్టెంట్ సెక్రటరీస్ ఎం తిమ్మరాజు, హెచ్ రమేష్,మరియు బాలాజీ నాయక్, చిన్న మల్లప్ప, ఏ రాఘవ, ఎం వెంకటేశులు, డి జి నాయక్, ఈ రామాంజనేయులు, ఆర్ తిరుపాల్, జి యల్ రామాంజి, యు ఎల్ నారాయణ, బి వై స్వామి, ఈశ్వర్ రెడ్డి, పి గోపాల్, కరిబసప్ప, పి జయప్రకాష్, విజయ్ కుమార్, సూరిబాబు, ఆర్ శివుడు, హెచ్ఎం రావు, సత్తార్ ఖాన్, షబ్బీర్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, షేక్షావలి, మస్తాన్ తదితర 50 మంది ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని తెలపడం అయినది.

## ఘనంగా ఎంపీ వేమిరెడ్డి ముందస్తు

# జన్మదిన వేడుకలు

**అనాథాశ్రమాలకు నిత్యావసర సరకుల పంపిణీ**

**నెల్లూరు/ కోవూరు ఏప్రిల్ 17 సూర్య న్యూస్** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి





ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ నెల 19న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పుట్టినరోజు నేపథ్యంలో గురువారం సాయంత్రం టిడిపి నాయకులు డేవిన్ జాన్, అతడి అనుచరులు నెల్లూరు పరిధిలోని గీతామయి వృద్ధుల ఆశ్రమం, వియాని, విశ్వ భారతి అంధుల ఆశ్రమానికి 50 వేల విలువైన నిత్యావసర సరకులను ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి చేతులమీదుగా వితరణ చేశారు. అనంతరం కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా ప్రశాంతమ్మ మాట్లాడుతూ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా డేవిడ్ జాన్ ఇంత మంచి కార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. అందరికీ మంచి భవిష్యత్తు ఉంటుందని, ఇంతమంది యువత తమ వెంట ఉండటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సొంత డబ్బులు పెట్టుకుని అనాథాశ్రమాలకు నిత్యావసర సరకులు అందించారని కొనియాడారు. ఈ సందర్భంగా యువతకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో రాజేష్ రెడ్డి, మౌళి, శామ్యూల్, హరి, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే లోక్ నాథ్ కు ఘన నివాళులు

**అంత్యక్రియలలో పాల్గొన్న ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి మరియు టీడీపీ ఇంచార్జీ వీరభద్ర గౌడ్, ప్రముఖులు**



**ఆలూరు (రూరల్) ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** ఆలూరు మాజీ ఎమ్మెల్యే లోక్ నాథ్ రాజకీయాలకు ఆదర్శ ప్రాయుడని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి, ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్ర గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చిప్పగిరి లక్ష్మీ నారాయణ అన్నారు. గురువారం ఆలూరు మండలం మొలగవల్లి గ్రామంలో ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించారు. నిస్వార్థ రాజకీయాలు చేస్తూ మచ్చ లేని నాయకుడుగా గుర్తింపు తెచ్చుకున్న ఆయన మృతి బాధాకరం అన్నారు. అంత్యక్రియల్లో మాజీ ఎమ్మెల్యే లక్ష్మీకాంత్ రెడ్డి కుమారుడు హేమ చంద్ర రెడ్డి,సర్పంచ్ మోహన్ రాజ్, టిడిపి,సీపీఐ,వైసిపి నాయకులు రామ్ నాథ్ యాదవ్,అశోక్,రంగస్వామి,మోకా మల్లయ్య, సుబ్బారెడ్డి,సీనప్ప,భూపేష్, ఆలూరు గుండన్న,చిన్న ఈరన్న,భాస్కర్, వీరేష్, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

**చౌడేపల్లి ఏప్రిల్ 17 సూర్య న్యూస్ :** మండలం లోని సింగిరిగుంట అటవీ నర్సరీ పుంగనూరు తిరుపతి ప్రధాన రహదారి మార్గమధ్యంలో రెండు ద్విచక్ర వాహనాలు




ఎదురెదురుగా ఢీకొనడంతో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి వివరాలు ఇలా ఉన్నాయి. బెంగళూరు చెందిన వేణుగోపాల్, బెంగళూరు నుండి సదుం మండలం తిమ్మానయన పల్లి లోని బంధువుల ఇంటికి ద్విచక్రవాహనంపై మద్యం సేవించి వెళ్తూ మార్గమధ్యంలోని అటవీ శాఖ నర్సరీ సమీపంలోని ఆంజనేయ స్వామి గుడి వద్ద లద్దిగం కు చెందిన రెడ్డప్ప షఫీలు మరో ద్విచక్ర వాహనంలో సదం నుండి తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో రెడ్డప్ప, షఫీ, వేణుగోపాలకు గాయాలయ్యాయి. స్థానికులు వాహనదారులు 108కు సమాచారం అందించగా 108 వాహనం ఆలస్యం కావడంతో హెచ్ఎంటివి రిపోర్టర్ కడియాల మహేష్ బాబుకు స్థానికుల సమాచారం అందించడంతో క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించారు. చౌడేపల్లి ఎస్సై కు సమాచారం తెలియజేసి యునైటెడ్ వాహనం ద్వారా క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు.

## అంధకారంలో నందిపాడు

# ఎస్సీ కాలనీ..!

**వెలగని వీధి దీపాలు..సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఫలితం శూన్యం**

**ఉదయగిరి ఏప్రిల్ 17 సూర్య న్యూస్:** దుత్తలూరు మండలం నందిపాడు ఎస్సీ కాలనీ వాసులు గత కొద్ది రోజులుగా వీధి దీపాలు వెలగక రాత్రి వేళలలో బయటికి రావలంటే



ఎక్కడి నుంచి ఏ విషపురుగు వస్తుందో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ స్తంభాలు అయితే ఉన్నాయి గాని వాటికీ వీధి దీపాలు వెలగక చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను ఎన్నో సార్లు, సంబందిత అధికారులు దృష్టికి తీసుకువెళ్తే ఒకరి మీద ఒకరు సాకులు చెప్పుకుంటూ కాలయాపన చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీ వాసులు మాట్లాడుతూ, రాత్రి అయితే చాలు బయటికి రావాలంటే భయమేస్తుందని అంటున్నారు. సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా, తెలిసి తెలియనట్టు, చూసి చూడనట్టు మాకేమి పట్టదు అన్నట్టు వ్యవహరిస్తున్నారని వారి ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధి దీపాలు వెలిగే విధంగా చూడాలని ఈ సందర్భంగా వారి బాధను వ్యక్తం చేశారు.

# చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించండి


**కనిగిరి రిజర్వాయర్ షట్టర్లకు మరమత్తులు చేసి నీటి వృథాను అరికట్టండి**

**కోవూరు నియోజకవర్గంలో 1 లక్షా 90 వేల 3 మెట్రిక్ టన్నుల దిగుబడి సాధించిన కోవూరు రైతాంగానికి అభినందనలు..సాగునీటి రంగంలో కీలక పాత్ర పోషించే లష్కర్ల జీతాలు చెల్లించండి**

**సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించి నీటి పంపిణిలో రైతుల భాగస్వామ్యం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ధన్యవాదాలు - ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

**కోవూరు ఏప్రిల్ 17 సూర్య న్యూస్ :** ఖరీఫ్ సీజన్ లో కోవూరు రైతులు 500 కోట్ల రూపాయల టర్నోవర్ సాధించడం చాలా సంతోషంగా వుందన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి జిలా సాగునీటి సలహా మండలి సమావేశంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ 1 లక్షా 10 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే సదరన్ ఛానల్, ఈస్ట్రన్ ఛానల్ మరియు పైడేరు ఎస్కేప్ ఛానల్ల షట్టర్లకు మరమత్తులు చేసి నీటి వృదాను అరికట్టాలని కోరారు. వ్యవసాయ రంగంలో నీరుపొదుపుగావినియోగించాలన్నా.నీటి దుర్వినియోగం అరికట్టాలాన్నా క్షేత్ర స్థాయిలో నీటి పంపిణి చేసే లష్కర్ల వ్యవస్థను పటిష్టం చేయాల్సిన అవసరం వుందన్నారు. గత కొనేళ్ళుగా పెండింగ్ లో వున్న లష్కర్ల జీత భత్యాలు బకాయిలు సమస్యను ప్రభుత్వం దృష్టికి తెచ్చి పరిష్కరించాలని





మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని కోరారు. గత ఆరేళ్లుగా ఆలనా పాలన లేక అస్తవ్యస్తమైన సాగునీటి రంగంలో నీటి సంఘాల ఎన్నికలు జరిపి సాగునీటి పంపిణీలో జవాబుదారితనానికి కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఈ సందర్భంగా ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికయ్యాక తొలిసారిగా జిలా సాగునీటి సలహా మండలి సమావేశమై విచ్చేసిన ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్షులు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు, సాగునీటి సంఘ అధ్యక్షులకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ సమావేశంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో జిల్లా కలెక్టర్ ఆనంద్, ఇరిగేషన్ ఎస్ ఇ దేశీనాయక్, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కావ్య కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి, పెన్నాడెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాలరెడ్డి, సోమశిల ప్రాజెక్ట్ ఛైర్మన్ కేశవచౌదరి తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి

**టిడిపి కార్యకర్త బండి కిరణ్**

**కొడవలూరు ఏప్రిల్ 17 సూర్య న్యూస్** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు కొడవలూరు మండలం లోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం



పనిచేస్తున్నట్లు టిడిపి కార్యకర్త బండి కిరణ్ చెప్పారు. ఆయన గురువారం నాడు తన నివాస గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. మండలంలోని ఎస్సీ ఎస్టీ బీసీ కాలనీలో తిరుగుతూ వారి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దృష్టి కి తీసుకెళ్లి అధికారుల ద్వారా సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. టిడిపి కార్యకర్తలు ఇల్లు తిరిగి సమస్యలపై డేటాను స్వీకరించి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి లకు ఇవ్వడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం పేదలకు పనిచేసే ప్రభుత్వం అని ఆయన తెలిపారు. అధికారుల ద్వారా ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరించే విధంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. దీనికి సహకరించిన ఇరువురి శేఖర్ రెడ్డి మండిపాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి మంగమూరు శ్రీహరి రెడ్డి లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన తోటి టిడిపి కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలియజేశారు.

## హెల్మెట్ అవగాహన ర్యాలీ ని జెండా ఊపి ప్రారంభించిన

# జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

**ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసులకు సహకరించాలి**

**హెల్మెట్ ధరించి వాహనాలు నడిపితే 60 శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గించవచ్చు...జిల్లా ఎస్పీ**

**కర్నూలు ఏప్రిల్ 17సూర్య న్యూస్ :** ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కు, రహదారి భద్రత నిబంధనల పై పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటించి









పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. ఈ సంధర్భంగా గురువారం కర్నూలు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్మెట్ అవగాహన ర్యాలీ, అధునాతన ట్రాఫిక్ నియంత్రణ పరికరాలను కర్నూలు స్థానిక కొండారెడ్డి బురుజు వద్ద కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సంధర్భంగా విలేకరులతో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూసామాజిక భాద్యత కలిగిన దాతల సహాకారంతో ట్రాఫిక్ నియంత్రణకు కర్నూలు మెడికవర్ హాస్పిటల్ 35 బారికేడ్స్ , మైపర్ ఫార్మసి కళాశాల 10 బారికేడ్స్ , కెనరా బ్యాంక్ 5 బారికేడ్స్ మొత్తం 50 అధునాతన బారికేడ్స్ ను అందజేశారన్నారు. వారికి ధన్యవాధాలు తెలియజేస్తున్నామన్నారు. వివిధ పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్స్, హాస్పిటల్స్ తదితర ప్రాంతాలలో ట్రాఫిక్ పై అవగాహన కల్పించే 40 పెద్ద స్టిక్కర్స్ ను అతికిస్తారన్నారు. ఈ స్టిక్కర్స్ ఓవర్ స్పీడ్ చేయకూడదని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వావాహనాలు నడపాలని, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించకూడదని అవగాహన కల్పించే విధంగా ఉంటాయన్నారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడిపితే 60 శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గించవచ్చున్నారు. రాంగ్ రూట్ లలో వెళ్ళకూడదన్నారు. పుట్ పాత్ ఆక్రమణలకు పాల్పడకూడదన్నారు. ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసులకు సహాకరించాలన్నారు. ఎండకాలంలో ట్రాఫిక్ సిబ్బంది గంటలకొద్ది ఎండ వేడిని తట్టుకుంటూ తమ విధులను నిర్వర్తించాల్సి ఉంటుందని సూర్యుడి తాపం నుంచి రక్షణ, ఉపశమనం పొందేందుకు టోపిలు ,వాటర్ బాటిల్స్, గ్లూకోజ్ ప్యాకెట్స్ ను అందజేశామన్నారు. అనంతరం బారికేడ్స్ దాతలైన మెడికవర్ హాస్పిటల్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వై. మహేశ్వరరెడ్డి, మేనేజర్ ఖాధర్ భాషా, మైపర్ ఫార్మసి కళాశాల ప్రిన్సిపాల్ సతీష్, కెనరా బ్యాంకు రీజినల్ మేనేజర్ సుశాంత్ లకు జిల్లా ఎస్పీ జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, డిఎస్పీలు బాబు ప్రసాద్, భాస్కర్ రావు,ప్రసాద్, సిఐలు మన్సురుద్దీన్, తేజమూర్తి,అబ్దుల్ గౌస్,ఆర్ ఎస్సై హుస్సేన్ కర్నూలు ట్రాఫిక్ పోలీసులు, కర్నూలు పట్టణంలోని షోరూమ్ ల సిబ్బంది,మెపర్ ఫార్మసీ కళాశాల విద్యార్దులు తదితరులు ఉన్నారు.

## అగ్నిప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు



**ఆలూరు ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** అగ్నిప్రమాదాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని ఆలూరు అగ్ని మాపక అధికారి ఖాద్రి అన్నారు. గురువారం ఆలూరు ప్రగతి స్కూల్ లో అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇంట్లో గ్యాస్ లీక్ అయి మంటలు చెలరేగితే బయపడకుండా తీసుకోవల్సిన జాగ్రత్తల గూర్చి వివరించారు..కార్యక్రమం లో ప్రిన్సిపాల్ గురునాథ్,లీడింగ్ ఫైర్ మెన్ లు కిరణ్,ఆనంద్,అహమ్మద్ భాష డ్రైవర్ ,వెంకటేష్ పాల్గొన్నారు.

# పంటనష్టంపై సమగ్ర నివేదిక పంపండి

**వ్యవసాయ అధికారులను ఆదేశించిన కాలవ**

**రాయదుర్గం ఏప్రిల్ 17 సూర్య న్యూస్** అగ్ని ప్రమాదంలో పంట నష్టపోయిన రాయదుర్గం మండలం కదరంపల్లి గ్రామానికి చెందిన రైతు కుమారస్వామిని ప్రభుత్వం తరపున



ఆదుకొంటామని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు హామీ ఇచ్చారు. పంట నష్టంపై వివరాలు సేకరించి ప్రభుత్వానికి సమగ్ర నివేదిక పంపాలని వ్యవసాయ అధికారులను ఆయన ఆదేశించారు. రాయదుర్గం మండలం కదరంపల్లి గ్రామానికి చెందిన రైతు గొల్ల కుమార్ స్వామి 9 ఎకరాల్లో సాగుచేసిన మొక్కజొన్న తోటకు గురువారం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టారు. పంట కోత దశలో నిప్పు అంటించటంతో దాదాపు 5 ఎకరాల్లో పంట పూర్తిగా అగ్నికి ఆహుతైంది. స్థానికులు గమనించి అగ్నిమాపక శాఖ అధికారులకు తెలుపగా వారివచ్చి మంటలను అదుపు చేశారు. ఈలోగానే చాలా వరకు పంట కాలిపోయింది. విషయం తెలుసుకున్న రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు సంఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తపరిచారు. రైతు చేతికొచ్చిన పంట కళ్ళముందే కాలిపోవడం ఎంతగానో కలచి వేసిందన్నారు.రైతు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని, తప్పక పరిహారం అందేలా కృషి చెస్తానని భరోసా ఇచ్చారు.

## విద్యార్థులకు మార్కులతో కూడిన...

# ప్రగతి కార్డులను 21వ తేదీ నాటికి అందించాలి

**జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య**

**కర్నూలు ఏప్రిల్ 17సూర్య న్యూస్ :** జిల్లాలోని విద్యార్థులకు మార్కులతో కూడిన ప్రగతి కార్డులను 21వ తేదీ నాటికి అందించాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం పాఠశాలల ముగింపుకు సంబంధించి webex ద్వారా సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని విద్యార్థులకు మార్కులతో కూడిన ప్రగతి కార్డులను 21వ తేదీ నాటికి అందించి ఆన్లైన్ నమోదు పూర్తి చేయాలన్నారు.. పై తరగతులకు చేర్చే ప్రక్రియ పూర్తిచేసి సోమవారం నాడు కొత్త తరగతుల్లో కూర్చునే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. పాఠశాల ఆవశ్యకత, విద్యా ప్రమాణాల గురించి విద్యార్థులకు తెలియజేయాలని. ఈ ప్రక్రియ ఒకటి నుండి 10వ తరగతి వరకు అన్ని తరగతులవరకు జరిగేలా చూడాలని జేసీ ఆదేశించారు.. జిల్లావ్యాప్తంగా 4,21, 632 విద్యార్థులు పై తరగతులకు వెళ్తున్నందున వారందరికీ స్కూలు ప్రత్యేకతల ను తెలియజేయాలన్నారు.. జిల్లా వ్యాప్తంగా 1886



అంగన్వాడి కేంద్రాల నుండి పూర్వ ప్రాథమిక విద్యను పూర్తిచేసుకుని ప్రాథమిక విద్యలోకి చేరుతున్నందున వారందరూ మన పాఠశాలల్లో చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. రాబోయే మూడు రోజులు అనగా 21, 22, 23 తేదీలలో విద్యార్థులు కొత్త తరగతుల్లోకి మారేలా సంబంధిత అన్నీ స్థాయిలలోని విద్యాశాఖాధికారులు కృషి చేయాలన్నారు.. 21 నుండి అందరికీ డే వైస్ షెడ్యూల్ ఇచ్చి ఉన్నందున షెడ్యూల్ ప్రకారం కార్యాచరణలోకి వెళ్లాలన్నారు..పర్యవేక్షణ నిమిత్తం నియమించిన సెక్టోరియల్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ఈ క్రియాశీలక కార్యాచరణ నిమిత్తం జిల్లా,డివిజన్, మండలస్థాయి మానిటరింగ్ కమిటీలు నియమించడం జరిగిందని, ఆయా కమిటీలు విస్తృతంగా పర్యటించి నూటికి నూరు శాతం ఇచ్చిన ఆదేశాలు అమలయ్యేలా, ఆచరణాత్మక కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.శ్యామ్యూల్ పాల్ ,జిల్లా లోని కాన్స్టిట్యూటెన్సీ లెవెల్ ఆఫీసర్స్, మండల్ స్పెషల్.ఆఫీసర్స్, సిడిపీఓలు, సీఈఓ ZP, కర్నూలు, డిప్యూటీ డిఈఓలు, మండల విద్యాధికారులు క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వేదవతి ప్రాజెక్ట్ ను పట్టించుకుని పాలకులు

**వేదవతి ప్రాజెక్ట్ నిర్మాణం కోసం 24 నా ఆలూరు లో మహా ధర్నా**

**- వేదవతి ప్రాజెక్ట్ సాధన సమితి కన్వీనర్ ఆదినారాయణ**

**ఆలూరు (రూరల్) ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** వేదవతి ప్రాజెక్ట్ ను పాలకులు,ప్రభుత్వాలు విస్మరిస్తున్నా యని వేదవతి ప్రాజెక్ట్ సాధన సమితి కన్వీనర్ ఆదినారాయణ





ఆరోపించారు. గురువారం ఆలూరు ఆర్ అండ్ బి అతిథి గృహం లో నిర్వహించిన విలేఖర్ల సమావేశం లో ఆయన మాట్లాడుతూ దేశంలోనే అతి తక్కువ వర్షపాతం కలిగి సారవంతమైన నల్లరేగడి భూములు కలిగిన హాలహర్వి, ఆలూరు, హొళగుంద, చిప్పగిరి, ఆదోని మరియు కౌతాళం మండలాలకు ప్రధానంగా తాగునీటితో పాటు, 80 వేల ఎకరాలకు సాగునీరు అందించే రూ. 2వేల కోట్ల అంచనాతో మంజూరు కాబడిన వేదవతి ప్రాజెక్టు నిధులు లేక ముందుకు సాగడం లేదన్నారు. మన ప్రాంత హక్కుగా కేటాయించబడిన 8 టి.యం.సి.ల నీటిని వినియోగించుకోవల్సిన ప్రాజెక్ట్ నిర్మాణం కోసం ప్రభుత్వం పై వత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.. ప్రాజెక్టుకు కావలసిన భూసేకరణ కోసం ప్రత్యేకంగా నిధులు విడుదల చేసి నిర్వాసితులకు మార్కెటు ప్రకారం పరిహారం ఇవ్వాలన్నారు. బడ్జెట్ నిబంధనల్లో సవరణలు చేసి అంచనా మొత్తం 25% నిధులు విడుదల చేయాలన్నారు. కేటాయింపులు ప్రకారం 8 టి.యం.సి.ల నీటిని సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా అలుగు నిర్మాణం పై దృష్టి సారించి సుమారు 80వేల ఎకరాల ప్రతిపాదిత ఆయకట్టుకు సాగునీరు అన్ని గ్రామాలకు తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలనే డిమాండ్ లతో ఈ నెల 24 నా ఆలూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద 2 వేల మంది రైతులతో చేపట్టిన మహా ధర్నాకు పార్టీలకు అతీతంగా రైతులు,ప్రజాసంఘాలు,రైతు సంఘాలు,కమ్యూనిస్ట్ పార్టీలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు..సమావేశం లో సిపిఐ ఎం ఎల్ డెమోక్రసీ నాయకులు సవరప్ప, రైతు సంఘం నాయకులు రాఘవేంద్రరెడ్డి ,శ్రీనివాసులు,అరికేర వెంకటేశ్వర్లు,మాజీ ఎంపీటీసీ తిమ్మప్ప, దుబ్బలింగ పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు క్యాబినెట్...

# ఆమోదం పట్ల హర్షం

**ఆలూరు ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** మాదిగల 30 ఏళ్ల పోరాటంను కూటమి ప్రభుత్వం గుర్తించి ఎస్సీ వర్గీకరణకు మార్గం సుగుమనం చేసిందని టిడిపి ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నంగి నరసప్ప, ప్రధానకార్యదర్శి కొమ్ము రామాంజినేయులు అన్నారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయం లో బూత్ కన్వీనర్ మసాలా జగన్



అధ్యక్షతన నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు రాష్ట్ర క్యాబినెట్ నమోదు తెలపడం హర్ష నీయమన్నారు. వర్గీకరణ వల్ల డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాల్లో సైతం మాదిగ ఉపకులాలకు న్యాయం జరుగుతుందన్నారు..వర్గీకరణ క్రింద గ్రూప్ - 1 లో 12 ఉప కులాల కు 1 శాతం ,గ్రూప్ -2 లో 18 ఉప కులాలకు 6.5 శాతం, గ్రూప్ -3 లో 29 ఉప కులాలకు 7.5 శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా ఆమోదం తెలిపిందన్నారు. జనాబా లెక్కల ప్రకారం 49.6 శాతం మాదిగ సామాజిక వర్గం జనాభా ఉండగా మాల సామాజిక వర్గం జనాభా 41.6 శాతం మాత్రమే ఉందన్నారు. అన్ని రంగాల్లో మాదిగలు నష్టపోకుండా ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలిపిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు నుంచే వర్గీకరణ పట్ల చిత్త శుద్ధి తో ఉన్నడన్నారు. కేంద్రం లో ప్రధాని నరేంద్ర మోడీ కూడా వర్గీకరణ న్యాయమైన కోరిక గా గుర్తించాడనన్నారు. మాదిగలు కూటమి ప్రభుత్వనికి రుణపడి ఉంటారన్నారు. సమావేశం లో ఐ టీడీపీ నాయకులు బి రాజు,నాయకులు మసాలా జగన్,ఉలిగప్ప, పెయింట్ గోవింద్,బాలరాజు, నల్ల మల రామాంజీ,మూట , వీరేష్ పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో రైతు మృతి

**రాయదుర్గం ఏప్రిల్ 17 సూర్య న్యూస్**

మండల పరిధిలోని కాశీపురం గ్రామానికి చెందిన కావలి ఎర్రిస్వామి54 అనే రైతు ట్రాన్స్ఫార్మర్ కు ఫీజులు బిగించడానికి వెళ్లి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అవడంతో అక్కడికక్కడే మృతి చెందాడని స్థానికులు బంధువులు తెలిపారు పూజారి బద్రీనాథ్ తోటలో వ్యవసాయ పనుల నిమిత్తం ట్రాన్స్ఫార్మర్ ఫీజులు వేయడానికి వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి కావలి ఎర్రిస్వామి మృతి చెందాడని బంధువులు గ్రామస్తులు తెలిపారు ఈ సంఘటనపై రాయదుర్గం అర్బన్ సీఐ జయ నాయక్ సంఘటన స్థలాన్ని కిచేరుకుని పూర్వపరాలను పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నాము.

# పారిశుద్ధ్య తొలగింపుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం

**మూడవ శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించండి : జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల ఏప్రిల్ 17సూర్య న్యూస్** స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో చెత్త చెదారం తొలగింపుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నివేదించారు. గురువారం ఉదయం విజయవాడ ఏపీ సచివాలయంలోని సిఎస్









కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఉచిత ఇసుక సరఫరా, సోలార్ ప్రాజెక్టులకు భూసేకరణ, సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల ఫిల్లింగ్ యాక్షన్ ప్లాన్, త్రాగునీటి సరఫరా, సానుకూల ప్రజా అవగాహన, ఎంఎస్ఎమ్ఈల సర్వే మరియు నియోజకవర్గాలలో ఎంఎస్ఎమ్ఈ పార్కు ల ఏర్పాటు, స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి,జిల్లాధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో చెత్త చెదారం తొలగింపుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని సిఎస్ కు నివేదించారు. గ్రామీణ/ మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో చెత్త చెదారం తొలగింపుకు ప్రత్యేక డ్రైవ్ తో చేపట్టడం జరిగిందన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ఇంటింటికి వెళ్లి తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి చెత్త సంపద కేంద్రాలకు తరలిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అర్బన్ ప్రాంతాలలో చెత్త సేకరణ పోగయ్యే ప్రదేశాలను గుర్తించి చెత్తాచెదారం తొలగింపునకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు సీఎస్ కు నివేదించారు. వీసీ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 19న మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఈ మాసం లో "ఎలక్ట్రానిక్ వ్యర్థాల రీసైక్లింగ్"(ఈ వేస్ట్ రీసైక్లింగ్) అంశంతో పారిశుద్ధ కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం సూచించిందని చెప్పారు. జిల్లా అంతట పరిశుభ్రత కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని, తడి పొడి చెత్తలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. ఈ వేస్ట్ ఎక్కువగా పట్టణ ప్రాంతాల్లో ఉంటుందని... దాని పునర్వినియోగంపై ప్రజల్లో అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వేసవిలో జిల్లాలో ఎక్కడ కూడా త్రాగు నీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు ముందస్తుగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇందుకు తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వేసవిలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను వనరుల ద్వారా పూర్తిగా నింపుకోవాలని సూచించారు. నీటి రవాణా అవసరమైన ప్రాంతాలలో ఏదైనా సమస్య వస్తే వెంటనే స్పందించి పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు. పశువులకు నీటి తొట్టెల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా తాగునీటికి ఇబ్బంది లేకుండా అవసరమైన వేసవి కార్యాచరణ ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వేసవి నీటి ఎద్దడి ఉండే అవకాశం ఉన్న 332 మండలాల్లోని 3వేల 438 ఆవాసాలను గుర్తించి 67.31 కోట్ల రూ.లతో వేసవి కార్యాచరణ ప్రణాళిక అమలుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వేడి వాతావరణ పరిస్థితులు,వేడి గాలులు వీచే అవకాశం ఉందని కావున వేడి గాలుల పరిస్థితులను అధికమించేందుకు తగిన సంసిద్ధత ముందు జాగ్రత్త కార్యాచరణ ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని కలక్టర్లకు సిఎస్ సూచించారు. కరువు ప్రభావిత మండలాల్లో ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయడంతో పాటు అవసరమైన చోట్ల ప్రైవేట్ తాగునీటి వనరులను అద్దెప్రాతిపదిక తీసుకుని ప్రజల తాగునీటి అవసరాలను తీర్చాలని ఆదేశించారు. అంతేగాక తాత్కాలిక నీటి సరఫరా వ్యవస్థల పునరుద్ధరణ, మరమ్మత్తులు, తాగునీటి చెరువులను నీటితో నింపడం, చేతి పంపులకు మరమ్మత్తులు నిర్వహించడం ద్వారా తాగునీటి సమస్యను పరిష్కరించేం దుకు కృషి చేయాలని ఆదేశించారు. ఈ నెల 19వ తేదీ మూడవ శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని కలెక్టర్లను సూచించారు.

సూర్య
శుక్రవారం 18 ఏప్రిల్, 2025

## విద్యుత్ లైన్ తగిలి మృతి చెందిన కార్మికుల కుటుంబాలను పరామర్శించిన విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాస రావు

**తూర్పుగోదావరి /గోకవరం ఏప్రిల్ 17సూర్య న్యూస్:** ఈనెల 12వ తేదీన కోరుకొండ మండలం కాపవరం గ్రామంలోని గణపతి రైస్ మిల్లులో విద్యుత్ లైన్ తగిలి



ప్రమాదవశాస్తూ మృతి చెందిన జాజుల వెంకటేశ్వరరావు, ఆకుల శ్రీరామ్, బలసాల అన్నవరం సత్యనారాయణ అనే ముగ్గురు కార్మికుల కుటుంబ సభ్యులను గురువారం విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాస రావు పరామర్శించారు. ఇటువంటి సంఘటన జరగడం చాలా బాధాకరమని విచారణ వ్యక్తం చేశారు. ప్రమాదం ఏ విధంగా జరిగింది. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ప్రభుత్వ పరంగా రావలసిన సహాయాన్ని త్వరగా అందేలా పార్టీ తరపున చర్యలు తీసుకుంటామన్నారు. మీకు ఏ సహాయ, సహకారాలు కావలసిన అందించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో గోకవరం బీజేపీ మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, దాసరి ధర్మ రాజు,బత్తులనానాజీ, నాగరమేష్,వీరాంజలి,పచ్చారి నరసింహమూర్తి, బత్తిన వీరాంజనేయులు, పసల గణేష్, కర్రిబండి వెంకటేశ్వరరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### ఆర్టీసీ డిపోలో కొనసాగుతున్న...
## కార్మికుల నిరసనలు




**ఆళ్లగడ్డ ఏప్రిల్ 17 సూర్య న్యూస్:** రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో పనిచేస్తున్న కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా యాజమాన్యం అమలు చేస్తున్న చట్టాలను కార్మికులంతా ప్రతిఘటించాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆళ్లగడ్డ డిపో సెక్రటరీ పేర్కొన్నారు. ఆళ్లగడ్డ ఆర్టీసీ డిపోలో గురువారం ఎన్ఎంయు కార్మిక సంఘ నాయకులు విధులు బహిష్కరించి ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు 1/19 సర్కులర్ ను వెంటనే అమలు చేయాలని రాజశేఖర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయు కార్మికులు అతిపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి మర్యాదపూర్వకంగా
## కలిసిన జిల్లా ఎస్పీ



**కర్నూలు ఏప్రిల్ 17సూర్య న్యూస్ :** కేంద్ర బొగ్గు గనులు, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి జిల్లా, ఓర్వకల్లు మండలంలోని పిన్నాపురం గ్రీన్ కో ప్రాజెక్టును సందర్శించేందుకు విచ్చేశారు. ఈ సందర్భంగా గురువారం కర్నూలు ఓర్వకల్లు ఎయిర్పోర్టులో కేంద్రమంత్రి ని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ పరిశీలించారు. కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి శుక్రవారం నంద్యాల జిల్లా, అహోబిలం క్షేత్రానికి చేరుకొని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకోనున్నారు.

### ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ వద్ద 33/11 కెవి
## విద్యుత్ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన

**శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ కృషితో విద్యుత్ సమస్యలకు మోక్షం**

**దశాబ్ద కాలంగా వేధిస్తున్న విద్యుత్ కష్టాలకు మోక్షం**








**తూర్పుగోదావరి /రాజానగరం ఏప్రిల్ 17సూర్య న్యూస్:** రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ కృషితో రాజానగరం మండలం రైతులకు, ప్రజలకు తీరనున్న నీటి కష్టాలు ఆదికవి నన్నయ్య యూనివర్శటీ వద్ద 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రం శంకుస్థాపన కార్యక్రమం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ చేతుల మీదుగా ఈ రోజు ఉదయం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొని కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. వీరితో పాటు రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ నీరుకొండ వీరన్న చౌదరి , ఎంపీడీఓ ఝాన్సీ , నన్నయ్య విసి, రెజిస్ట్రార్ , ఎలక్ట్రిక్ డిపార్టుమెంటు డీఈ, ఏఈ, ఈఈ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ అమ్మవారి దర్శించుకున్న
## సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం (సిటీ) ఏప్రిల్ 17 సూర్య న్యూస్:** స్థానిక మోరంపూడిలో జరిగిన శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ అమ్మవారి జాతర మహోత్సవానికి రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో అమ్మ వారిని దర్శించుకుని పూజలు చేశారు. ప్రజలంతా సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో ఉండేలా చూడాలని అమ్మ వారిని వేడుకున్నారు. కాగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఎన్డీఏ కూటమి నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

### క్రికెట్ ఆడి సిబ్బందిని ఉత్సాహపరిచిన....
# కర్నూలు రేంజ్ డిఐజి, జిల్లా ఎస్పీ

**కర్నూలు ఏప్రిల్ 17సూర్య న్యూస్ :** క్రీడలు ఆడటం ద్వారా మానసిక ఉల్లాసం లభిస్తుందని పోలీసుల విధి నిర్వహణ







ఒత్తిడిని ఎదుర్కోనేందుకు క్రీడలు ఎంతో దోహదపడుతా యని కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ ,జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. ఈ సంధర్బంగా గురువారం కర్నూలు ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ మైదానంలో ఎపిఎస్పీ ఎస్డిఆర్ ఎఫ్ పోలీసులకు మరియు సివిల్, ఎఆర్ పోలీసులకు నిర్వహించిన పోలీసు జట్ల మధ్య నిర్వహించిన క్రికెట్ మ్యాచ్ ను కర్నూలు రేంజ్ డిఐజి, జిల్లా ఎస్పీ లు కలిసి ప్రారంభించారు. క్రికెట్ ఆడి ఉత్సాహపరిచారు. కర్నూలు జిల్లా సివిల్, ఎఆర్ పోలీసుల జట్టు కు కెప్టెన్ గా కర్నూలు రేంజ్ డిఐజి వ్యవహరించారు. ఎపిఎస్పీ ఎస్డీ ఆర్ ఎఫ్ పోలీసులకు జట్టుకు కెప్టెన్ గా కర్నూలు జిల్లా ఎస్పీ వ్యవహరించారు. ఇరు జట్ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్ డ్రా గా ముగిసింది. ఈ సంధర్భంగా కర్నూలు రేంజ్ డిఐజి, జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో నిత్యం విధుల్లో ఉండే సిబ్బందికి క్రీడలు నూతనోత్సహాన్ని ఇస్తాయన్నారు. క్రీడలతో శారీరక ధృడత్వానికి, ఆరోగ్యానికి దోహదం చేస్తాయన్నారు. గెలుపు, ఓటములు సహజమన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ అడిషనల్ కమాడెంట్ నాగేంద్రరావు, కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్, అసిస్టెంట్ కమాండెంట్ ఎస్ . ఎం. భాషా, సుధాకర్ రెడ్డి, రవికిరణ్ , వెంకటరమణ,సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, సివిల్, ఎఆర్, ఎపిఎస్పీ ఎస్డీఆర్ ఎఫ్ పోలీసులు తదితరులు ఉన్నారు.

### ఎన్డీఏ కార్యాలయంలో
## ఎల్ఓసి అందజేత

**కూటమి నేతలతో కలిసి అందించిన కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్**

**విజయవాడ ఏప్రిల్ 17 సూర్య న్యూస్** ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన ఎల్ఓసి (లెటర్ ఆఫ్ క్రెడిట్ ) పత్రాలను గురువారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో



కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమి నేతలతో కలిసి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. 46వ డివిజన్ అలీ నగర్ కు చెందిన సాధిక్ హుస్సేన్( 47 )గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మరింత మెరుగైన వైద్యం నిమిత్తం ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం సాయం కోసం దరఖాస్తు చేసుకోగా రూ 5, లక్షల 50, వేల ఎల్ఓసి ను బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. త్వరితగతిన ఎల్ఓసి మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి బాధితుడు కృతజ్ఞతలు తెలిపాడు కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు పాల్గొన్నారు.

### నిరుపేదలు భూముల కోసం
## దరఖాస్తు చేసుకోండి

**తాసిల్దార్ స్ఫూర్తి రెడ్డి**

**కొడవలూరు ఏప్రిల్ 17 సూర్య న్యూస్** భూమి లేని నిరుపేదలు భూములు కోసం తాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కొడవలూరు మండలం తాసిల్దార్ స్ఫూర్తి రెడ్డి



చెప్పారు. ఆమె గురువారం నాడు కొడవలూరు మండలం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. భూములు కోసం దరఖాస్తు చేసుకున్న వారి అర్జీలను పరిశీలించి అర్హులైన వారికి అసైన్మెంట్ కమిటీ ద్వారా భూములు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని భూమి లేని నిరుపేదలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఎంపీపీ గాలి జ్యోతి అధ్యక్షతన గురువారం నాడు సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన అధికారులు ఒక్కొక్కరు వారి వారి డిపార్ట్మెంట్ గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకట సుబ్బారావు మాట్లాడుతూ ఎక్కడ కూడా ప్రజలకు నీటి సమస్య లేకుండా చూడాలని అలాగే విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడకుండా చూడాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ శ్రీనివాసులు ఆర్డబ్ల్యుఎస్ ఏఈ జగదీష్ హౌసింగ్ ఏఈ ముక్తర్ భాష సర్పంచులు ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)ను మర్యాదపూర్వకంగా కలిసిన
## ఎ.ఎమ్.సి ఛైర్మన్ కోగంటి బాబు

**విజయవాడ ఏప్రిల్ 17 సూర్య న్యూస్** కంచికచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గా నియమితులైన కంచికచర్ల మండలపార్టీ అధ్యక్షుడు కోగంటి వెంకట సత్యనారాయణ (కోగంటి బాబు) ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ను మర్యాదపూర్వకంగా కలిశారు.



గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో గురువారం ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ను కలుసుకున్నారు. ఎ.ఎమ్.సి ఛైర్మన్ గా నియమితులైన కోగంటి బాబు కి ఎంపి కేశినేని శివనాథ్ అభినందనలు తెలపటంతోపాటు శాలువాతో సత్కరించారు. తమపై నమ్మకంతో విజయవాడ ఎ.ఎమ్.సి ఛైర్మన్ గా అవకాశం కల్పించినందుకు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)కు కోగంటి బాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల మండల ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


### కర్నూలు ఎయిర్పోర్టుకు చేరుకున్న కేంద్రమంత్రి
## ప్రహ్లాద్ జోషికి ఘన స్వాగతం

**కర్నూలు ఏప్రిల్ 17సూర్య న్యూస్ :** ఉమ్మడి జిల్లాలో రెండు రోజులపాటు పర్యటన నిమిత్తం, పిన్నాపురం ప్రాజెక్ట్ సైట్, గ్రీన్ కో ప్రాజెక్టును పరిశీలించేందుకుగాను సాయంకాలం 6.10 గంటలకు కర్నూలు ఓర్వకల్లు ఎయిర్పోర్టుకు చేరుకున్న కేంద్ర కన్స్యూమర్స్ అఫైర్స్, ఫుడ్ & పబ్లిక్ డిస్ట్రిబ్యూ షన్, న్యూ, & రెన్యువబుల్ ఎనర్జీ మంత్రివర్యులు ప్రహ్లాద్ జోషి గారికి కర్నూలు, నంద్యాల పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, బైరెడ్డి శబరి,పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్, కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, జిల్లా అధికారులు తదితరులు పుష్ప గుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. కర్నూలు నగరంలోని మౌర్య ఇన్ హోటల్ చేరుకున్న కేంద్ర కన్స్యూమర్స్ అఫైర్స్, ఫుడ్ & పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్, న్యూ & రెన్యువబుల్ ఎనర్జీ మంత్రివర్యులు ప్రహ్లాద్ జోషి గారిని మర్యాద పూర్వకంగా కలిసి జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య పుష్పగుచ్ఛమం ను అందజేసి స్వాగతం పలికారు.









# అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించండి

**బ్యాంకర్స్ కు మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపు**

**విజయవాడ ఏప్రిల్ 17 సూర్య న్యూస్ :** ప్రభుత్వం అందించే రేషన్ కోసం చాలామంది ప్రజలు ప్రతినెలా ఎదురుచూస్తున్నారు. రేషన్ అందించేందుకు, రైతుకు అండగా నిలబడేందుకు బ్యాంకర్స్ సహకరించాలని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. విజయవాడ కానూరులో సివిల్ సప్లై భవన్ లో ఈరోజు మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన బ్యాంకర్స్ తో సమావేశం జరిగింది. గత ప్రభుత్వం రైతులకు చెల్లించవలసిన బకాయిలు చెల్లించకుండా 1674 కోట్ల రూపాయల బకాయిలను వదిలి వెళ్ళింది అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులు చెల్లించవలసిన బకాయిలను చెల్లించడం జరిగింది అన్నారు... కూటమి ప్రభుత్వం వచ్చిన 9 నెలల కాలంలో దాదాపు 24 వేల కోట్ల రూపాయలను చెల్లించిందన్నారు. సంస్కరణల్లో భాగంగా నూతన సాంకేతిక విధానం అవలంబించి ధాన్యం కొనుగోలుకు వాట్సాప్ విధానం ప్రవేశపెట్టిందన్నారు. వాట్సాప్ విధానంలో 17వేల మంది రైతులు ధాన్యం అమ్మకం జరిపేరన్నారు.. ఖరీఫ్ మాసంలో ఆరు లక్షల మంది రైతుల నుంచి 38 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు... ధాన్యం కొనుగోలు జరిగిన 24 గంటల్లో రైతుల ఖాతాలో నగదు జమ కావడంతో వారు ఆనందంగా ఉన్నారన్నారు. అదేవిధంగా రేషన్ పక్కదారి పట్టకుండా రేషన్ మాఫియాపై ఉక్కు పాదం మోపడం జరిగింది అన్నారు. నూతన సాంకేతిక విధానంతో కొత్త రేషన్ కార్డులు అందించబోతున్నామని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఉపయోగించి ప్రతి వేరే హౌస్ గోడౌన్ లో వద్ద AI కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పారదర్శక పాలన అందిస్తున్నామన్నారు. కాబట్టి బ్యాంకర్స్ వడ్డీ రేటు తగ్గించుకొని ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు.

